

# గురువులు

## సాయి బాబా

# శ్రీ సాయి మననము




సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020010006609

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

**S**ai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాథ పాద సమర్పణమస్తు *

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖


మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఓమ్.

శ్రీ సాయీ సద్గురవేనమః.

# శ్రీ సాయీ మననము

(మూఁడు సర్గములు)




రచయిత :

బాపట్ల హనుమంతరావు.

శ్రీ సాయీ కుటీరము.

చిన్న గంజాము.

శ్రీకృష్ణరామ దత్తశివ మారుతిస్వరూప సాయినాథుడు



ఓమ్

శ్రీ సాయీ సద్గురవే నమః.

# ప్రార్థన.

సాకారుండవో, లేక, ని
రాకారుఁడవో, మఱేమి యగుదువో యెఱుఁగన్
నాకగునె ? శ్రితుఁడ, జడుఁడను,
సాకవె ! నీ కరుణఁ బఱపి సాయీనాథా !

సందేహము లడఁపవె ! నీ
యందున నేకాంతభక్తి నందింపవె ! ని
న్నందేమఱ నీకవె ! యఘ
సందోహముఁ బాపఁగదవె! సాయీనాథా !

చేయఁదగని పనులు చేసితి నెన్నియో
చేయఁదగిన వానిఁ జేయనైతిఁ,
కృపణుఁడైన నాకు నిఁక వేఱు గతిలేదు
కరుణఁ బఱపి ప్రోవఁ గదవె ! సాయి !

శ్రీః

# ఆశీస్సు

శ్రీ సాయీభక్తులకు ఈ పుస్తకము మిక్కిలి యుపయోగకరము. శ్రీ సాయీబాబా యీ రచయితను ఎల్లవిధముల అనుగ్రహించునుగాత !

శ్రీసాయీనిలయము
షెన్వాయినగర్
మద్రాసు 30
11-8-'58

స్వామి కేశవయ్యా జీ.

# విషయసూచిక

## ప్రథమ సర్గము


| విషయము | పుటసంఖ్య |
|---|---|
| ఆశీస్సు | |
| విజ్ఞప్తి | |
| మంగళా శాసనము | 1 |
| శ్రీ సాయీనామ నిర్వచనము | 2 |
| అంజలి | 2-4 |
| సాయీనామ మహిమ | 4-16 |
| గురుమహిమ | 16-17 |
| గురుస్తుతి | 17-22 |
| పాదోదకము | 23-25 |
| మంగల ఆరాత్రికము | 26 |
| నైవేద్యము | 26 |
| అధ్యాత్మిక నైవేద్యము | 26 |
| ఆత్మనివేదనము | 27-28 |
| కర్పూర హారతి | 28 |
| ధ్యానము | 28-32 |


## ద్వితీయ సర్గము


| | |
|---|---|
| శ్రీ సాయీ మహాత్త్వము | 33-37 |
| శ్రీ సాయీభక్తికి అధికారి | 37-38 |
| శ్రీ సాయీ మంత్రము | 38-39 |
| శ్రీ సాయీ నామము-ఔషధము | 39-40 |
| శ్రీ సాయీనామ జప విశేషము | 40-42 |
| శ్రీ సాయీ భక్తులు | 42-45 |

| | |
|---|---|
| బాబా అభయము ప్రదానము | 46-48 |
| బాబా బోధ | 49-52 |
| శ్రీ సాయీ కృపావిశేషము | 53-55 |
| శ్రీ సాయీ ప్రభువే శరణ్యుండు | 55-58 |
| నమస్కృతి | 58-61 |
| సమాశ్రయము | 61-65 |
| నమోవాకములు | 65-67 |


## తృతీయ సర్గము


| | |
|---|---|
| ప్రణతి | 68-71 |
| శరణాగతి | 71-72 |
| కర్మఫలమనుల్లంఘనీయము | 73 |
| శరణాగతి–ఆవశ్యకత | 74-77 |
| సాక్షాత్కారము | 78-79 |
| సాక్షాత్కార ప్రార్థన | 79 |
| శ్రీసాయి రామునేకాంశమీ సకలజగము | 80-82 |
| శ్రీసాయీ నారాయణమంత్రము | 82-83 |
| హితబోధ–ఆశ్రయము | 83-85 |
| జ్ఞానము | 85-86 |
| బ్రహ్మానంద నిర్వచనము | 86-87 |
| సిద్ధాంతము | 87 |
| అలిప్తస్థితి | 87-89 |
| లయధ్యానము | 89-90 |
| ప్రతిజ్ఞ-ప్రార్థనము | 90-94 |
| ఫలశ్రుతి | 94-99 |

ఓమ్

శ్రీ వేంకటేశాయ నమః

శ్రీ సాయినాథాయ నమః

# విజ్ఞప్తి

భక్తజనులారా!

దైవానుగ్రహమునను, సాధుభక్త జనానుగ్రహమునను "శ్రీ సాయీ మననము" అను కృతిని ఆంధ్రలోకమునకు సమర్పించు భాగ్యము నేటికిఁ గలిగినది. శ్రీ సాయీ బాబా రూపమున నవతరించిన యాపరంధాముఁ డెవరెవరిచే నేమేమి చేయించఁ దలఁచెనో వానినిఁ బూర్తిఁగావించును. ప్రతిజీవియు నేదొక పనికొఱకే యీ ప్రపంచ నాటకరంగమున పాత్రధారియై ప్రవేశించును. ఆపాత్ర కార్యము ముగిసినప్పుడనే రంగస్థలమునుండి నిష్క్రమించును. మంచి చెడులుగ, ఉచ్చ నీచములుగ, నాయా పాత్రలకార్యములు-పాత్రలు గోచరించినను, సకలమును విధి విధానము ననుసరించియే జరుగును. అందఱు రాజులు, మంత్రులుగ, నందఱు భటులుగ నుండిన నాటకము సాగునా? రాజునకు గౌరవము ప్రకటన మంత్రులు భటులుండిననే కలుగును. కుజనులున్నప్పుడే సుజనుల ఆధిక్యత ప్రకటమగును. రావణుఁడే లేకుండిన శ్రీరాముని, దుర్యోధనుఁడే లేకుండిన

ధర్మరాజును గూర్చి మనమింతగా చెప్పుకొనుముగదా ? చీకటియే లేనియెడల సూర్యచంద్రాదులకిట్టి పూజ్యతయేల కలుగదు జగన్నాటక సూత్రధారుడగు శ్రీనారాయణుఁడు తన విశ్వలీలలఁ బ్రదర్శించుటకు వివిధ గుణాదికములు గల పాత్రలఁ బ్రవేశపెట్టి వారివలనఁ బ్రదర్శింపఁ దలఁచిన పనులను జేయించి, నిష్క్రమింపఁ జేయును. కావున ప్రపంచ మొక పఠనీయ గ్రంథము. దానిని పఠించి ప్రతిజీవియు చెడుమార్గమును విడచి సాధుమార్గము ననుసరించి జన్మ సాఫల్యము వడయఁ బ్రయత్నింపఁదగును.

ఈ విశ్వనాటకరంగమున నేను నొకపాత్రను. విద్యార్థి దశయందు పెద్ద చదువులు చదువకున్నను, సంస్కృతాంధ్రాంగ్ల భాషలయందుఁ బిదప హిందీ భాషయందుఁ గొంత కృషి సలిపియుంటిని. ఉపాధ్యాయవృత్తితో జీవనము ప్రారంభించితిని. అందలి సంపాదన సంసార పోషణకుఁ జాలదని వ్యాపారమున విత్తమార్జింప వలయునని సంకల్పించి యొకప్రక్కన ఉపాధ్యాయవృత్తి మఱియొకట వ్యాపారము నడుపఁజూచితిని. చివరకు వ్యాపారము వ్యవహారముగ పరిణమించి అభియోగములు, కష్టములు, ప్రాప్తించెను. అధిక విత్తము గడింపకపోగా, ఉన్నకొద్ది భూపసతియు నాశనమై తుదకు జీవితముపై విరక్తి గలిగి మరణంబే శ్రేయమనిపించు గతి గలిగినది. అట్టిసమయమున–తారణ సంవత్సర పుష్య శుద్ధ ౧౨ లు (27–12–44 5–00, A. M.) మంగళవారము

తెల్లవారుజామున 5 గంటలకు బంగారుఛాయ గలిగి ఆజాను బాహుడు తెల్లనికుప్పి, తలకు గుడ్డ, గడ్డముగల ఒకమహాను భావుడు స్వప్నమునఁ దోఁచెను. ఎన్ని యొడుదొడుకులు గలిగినను బాల్యమునుండి మంచిబాలురతోడి చెలిమివలన దైవభక్తి రేకొంచమో యొకప్రకారన నాదిగియుండటచే కలలో నెవరేని పెద్దలు గోచరించిన సాఁగిలఁబడి మ్రొక్కు నలవాటు కలిగియుంటిని. ఆకారణమున నెదుటఁ దోఁచిన యా మహనీయునకు సాష్టాంగ నమస్కృతులు గావించి దోసిలొగ్గి నిలచియుంటిని. అవ్యక్తి చేతిసన్నచే నన్ను "రారా! ఇటురమ్ము"– అని దగ్గఱకుఁజీరి, "నీవు ఏమేమి వ్రాసితివిరా?"– అని ప్రశ్నించెను.

1 శ్రీమద్భగవద్గీతామృతము. (భగవద్గీతలు - ప్రతి శ్లోక తెనుఁగు పద్యము)

2 ప్రబోధ సుధాకరము. (శ్రీ శంకర భగవత్పాద రచిత ప్రకరణ గ్రంథమునకు ప్రతిశ్లోక తెనుఁగు పద్యము)

3 ప్రేమామృతము. (నారద భక్తి సూత్రములు. టీక తెనుఁగుపద్యము–వివరణ గీతమాలిక.) (అముద్రితము)

మొదలగు గ్రంథములు రచించితినని మనవి చేసితిని. అంతట నామహాత్ముఁడు "సరే! వానినట్లుండనిమ్ము –ఇఁకనీవు వీనిని– వీనిని రచింపుము"–అని పలికెను. "చిత్తము – అలాగే రచింతును" – అని నేను సమ్మతిఁ దెలిపితిని. ఆ మహాపురుషుఁడు

నన్ను కరమున స్పృశించి ఆశీర్వదించి అదృశ్యుఁడయ్యెను. కనులు తెఱచితిని. తెల్లవాఱెను.

కాలకృత్యములఁదీర్చికొని, "యీస్వప్న మేమియో?" అని యాలోచించుకొనుచుంటిని. కలఁగని గంటయైన కాలేదు. చీరాలనుండి నా చిన్ననాటి మిత్త్రుఁడును, నా యీ జీవితమున ఆధ్యాత్మిక మార్గోపదేశియగు (శ్రీ) బందా ఆదినారాయణగారు (అప్పటిలో నేనున్న బాపట్లకు) నాదగ్గఱకువచ్చి అఖిల భారత (శ్రీ) సాయీ సంఘాధ్యక్షుఁడు- పూజ్య(శ్రీ). బి. వి. నరసింహాస్వామిగారు చీరాలకు విజయంచేసి '(శ్రీ) సాయీబాబా'ను గూర్చి ఉపన్యాసము లిచ్చుచున్నారు. నీవేమియో వ్రాయవలయునట – (శ్రీ) కామరాజు గడ్డ నరసింహారావుగారు (Sanitary Inspector-now retired) నిన్ను వెంటఁగొనిరమ్మని రైలుచార్జిగూడ ఇచ్చి పంపినారు" అని చెప్పి నన్ను వెంటఁగొనిపోయి యారాత్రి (శ్రీ) నరసింహాస్వామిగారి దర్శనము చేయించిరి. సాఁగిలఁబడి మ్రొక్కిన నన్ను వారాశీర్వదించి (శ్రీ) సాయీబాబానుగూర్చిన కృతులు (శ్రీ) సాయీమననము మొదలగునవి తెనుఁగున రచింపవలసినదిగ ఆనతిచ్చిరి. వారప్పటికి ప్రచురించిన కృతుల నాకు ప్రసాదించిరి.

అంతవరకు" కలలోఁదోఁచిన వ్యక్తి యెవరో?" యని తలంచితిని. (శ్రీ) సాయిబాబాను గూర్చి వినియెఱుఁగని నేను మఱునాఁటిదినమున జరిగిన యీపై సంఘటనము గమనించి, (శ్రీ)

సాయీశప్రభువు అనుగ్రహము నేటికి నాపైఁ గలిగినదిగదా! అని, మనమున నుప్పొంగి బాబాకు ధన్యవాదములర్పించితిని. ఆదినమే శ్రీకృష్ణ రామ శివ మారుతీస్వరూప శ్రీ సాయీ నాథుని పటము సంపాదించితిని. పతితుఁడనై బ్రతుకుపై నసూయ గలిగిన నాపై శ్రీ సాయీశప్రభువున కనుగ్రహము కలిగి, తన యాస్థానమున నొక కవి (కింకరు) గా నియమించుకొని, వ్యసనాతపమున శోషిల్లిన నాజీవనలతిక కమృత పరిషేచనము చేసి సముద్ధరించిన బాబాకు వేనతులర్పించితిని. 'శ్రీ సాయికరుణ'-యను కృతియందుఁ బలికిన వాని నిందుఁ జేర్కొనుచున్నాఁడను.

## స్వప్న వృత్తాంతము

* * * * *

"చనియె నలుఁబది రెండు వర్షములు వీని,
కంత దనుక నెయ్యెడ నుంటి వయ్య! నీవు?
అప్పటికి నీకు జ్ఞాపకం బైతి నేమి?
ద్వారకా మాయి సాయిబాబా! మహాత్మ!

ఏను నినుఁ జేరుటనిన నాకేమి యెఱుక
మోహ వారాశి యందున మునుఁగుకతన!
నీదు బిడ్డల సాకఁగ నీక చెల్లు;
సత్యమిది; ద్వారకా మాయి సాయిదేవ!

సమసె బంధు మిత్రి జాయా సుతక్షేత్రి
వివిధ భోగ గర్వ విస్తృతంబు ;
శేషమొండె సాయి ! "శిరిడి సంస్థాన
కవి"నటంచు నెగడు గర్వమొకటి.

గురు జనుల సేవచే నేర్చికొన్న చదువు
లేశమైన నీ వానిలో లేదు-లేదు ;
వీని యందేమి కాంచి యాస్థాన కవిఁగ
సలిపి కొంటివో యెఱుఁగ- శ్రీసాయిదేవ !

నీకృతులు వల్కుతఱి నాదు వాకు నందు
నిలిచి నీవు పల్కించిన పలుకుఁబలుకు
వాఁడ;- నింద నాఘనత యేజాడలేదు ;
నైపు దొసఁగులు పొసఁగిన సాయినాథ !"

( శ్రీ సాయి కరుణ )

ఎందుకోఁగాని నాపై శ్రీసాయీ ప్రభువున కనుగ్రహము గలిగినదనుట - అది నాపురాకృత సుకృత లేశమేమోకాని. యీ జన్మలో నాకావించిన మంచిపని లవమేనియు లేదని మనవి చేయుచున్నాఁడను.

" అయ ముత్త మోఽయ మధమో
జాత్యా రూపేణ సంపదా వయసా
శ్లాఘ్యోఽశ్లాఘ్యో వేత్థం
నవేత్తి భగవా ననుగ్రహావసరే."

"జాతి రూప వయో భాగ్య సంచయముల
నీతఁ డుత్తముఁ డధముఁ డానీతఁ, డితఁడు
శ్లాఘనీయుండు నీతఁ డశ్లాఘ్యుఁ డనుచు
నెంచఁబోఁడు కృష్ణుఁ డనుగ్రహించు వేళ."

(పరిబోధసుధాకరము (౧౫) అనుగ్రహ ప్రకరణము.)

దైవ మనుగ్రహింపఁ దలఁచు నేని ఉత్తమాధమ చర్చలు జాతి విద్యా రూప సంప దాదుల తారతమ్య వివేచనలతోఁ బనిలేదు. పూర్వజన్మ సమార్జిత సుకృత లేశమున్నఁజాలును. ఈవిషయమునే తలంచుచు 'శ్రీసాయి స్మరణ' యందిట్లు పలికితిని:-

"తొలి జన్మంబున శీర్ధియందు ద్విజ జంతు స్థాణు పృథ్వీజగు
ల్మల తానేకములందొకండ నయి ప్రేమన్ నీవా నీభక్తులో
మెలఁగన్ దత్పద రేణు సంగతిని నీ మేనొందితిన్ నీపదం
బుల ప్రాపొందఁగ నోమునోఁచితిని; బాబా! సాయినాథప్రభూ!

* * * * * * *

తొలి జన్మంబున నీయనుగ్రహ మదేదో రీతి నార్జింపనే
గలదే నీపద కంజ భక్తిఁ గను భాగ్యంబీ భవంబందు? ముక్త
గల, నన్నేరఁగఁ దీసి ప్రోచుదువె? నీకబ్బాలు పల్కింతువే?
నిలువం బెట్టుదె యింత కాలమును తండ్రీ! సాయినాథప్రభూ!"

(శ్రీ సాయిబాబా పూజాస్తవములు - శ్రీసాయిస్మరణ)

బాబా యీ నన్ను గ్రహించిన విషయము సోదర భక్తులకుఁ దెలుపుకొనుటకింతదనుక వ్రాసినాఁడను. ఆదినము మొదలు వేయి కనుల పరిరక్షించుచున్నాఁడు - రక్షింపఁ గలఁడు. శ్రీ సాయి ప్రభువు తన్నాశ్రయించిన చీమ నేని మనిచి సద్గతి నొసంగఁ గలఁడు. ఇది త్రికాలసత్యము అని మనవి చేయుచున్నాఁడను.

## శ్రీ సా యి ప్ర భు వు :-

శ్రీసాయి బాబాను గూర్చి యొకటి రెండు విషయములు దెలుపుదును. "శ్రీసాయీనాథుడు అవతార పురుషుఁడా? అయిన-ఆయన సాధించినది యేమి?" - అని కొందఱకు సందియము కలుగవచ్చును. నా మిత్రులలో కొందఱు "సాయి బాబా కూడా దేవుఁడేనా? ఉన్న దేవుళ్లు చాలకనా?" - అని నన్ను ప్రశ్నించిన వారును కలరు. ఈవిషయమును గూర్చి —"సాయి సుధ"— (All India Sai Samaj. Mylapore-Madras) 1958 జనవరి, ఫిబ్రవరి, మార్చి - నెలల పత్రికలందు వ్యాసముల వ్రాసియుంటిని. బాబా అనుగ్రహించిన ప్రత్యేకముగ ప్రచురించి సోదర భక్తుల కందింపఁగలను. అవకాశము లేని కారణమున నొకటి రెండు విషయములు మాత్రము తెలుపువాఁడను.

శ్రీరామ- శ్రీకృష్ణా ద్యవతారములను గూర్చియు నిట్టి కుతర్కములు కావించిన వారును లేక పోలేదు. మత్స్య

ద్యవ తారములు దత్తాత్రేయా ద్యవ తారములు మనము పరిశీలించిన ఒక యవతారములోని కృతులు మఱియొక యవ తారమున లేవు. వేని కవి ప్రత్యేకములు. విశిష్టములు. అవ తార క్రమము ననుసరించి పరీక్షించిన దుష్టులను వధించుట కంటె దుష్ట హృదయ పరివర్తనముఁగూర్చి, శిష్టులుగా నొనరించిన విషయము లెన్నెన్నియు గలవు. భగవంతుఁ డవతరించుటకు శంఖ చక్రాద్యాయుధములు – కిరీట పీతాంబర వన మాలాదులు ధరింప నవసరము లేదనియు, సాధారణ వ్యక్తిగ ఒక పేద " ఫకీరు "గఁగూడ అవతరింప వచ్చునని సూచించుటకే ఆపరాత్పరుఁడు– శ్రీసాయి బాబాగా అవతరించినాఁడు. "విశ్వమానవ ప్రేమ- సర్వభూతదయాళుత్వము" జనసమాజమునందుఁ బాదుకొలిపి, మానవ సంఘమును, ముఖ్యముగా భారతీయులను చక్క దిద్దుటయే శ్రీ సాయి నాధావతార విశిష్టత. బాబా బోధించిన విషయములవియే. ' మతము '- అనునది మానవ కల్పితము. ' దైవము కలఁడు ' అని చెప్పునది యే మతమైనను సాధుసమ్మతమే. సర్వ మత సమాహిత మత స్థాప నార్థమై శ్రీ భగవానుఁడు శ్రీ సాయిబాబాగా అవతరించినాఁడు. ఏ పేరు పెట్టి పిలిచినను అవి యన్నియు దైవమునకు చెందు చున్నవని బాబా ఎల్లఱకు ప్రకటించి నాఁడు. ప్రదర్శించినాఁడు. మన భారత దేశమున అన్యోన్య మత కలహములతో సదమ దమగు హిందూ మహమ్మదీయులకు సఖ్యతఁగూర్చి ' కబీరు 'గా నవతరించిన ఆభగవానుఁడే శ్రీ సాయిబాబాగా అవతరించి, తన యవతార విశిష్టతను

ప్రకటించినాఁడు-ప్రకటించు చున్నాఁడు-ప్రకటించఁగలఁడు. దైవమే ప్రేమ- ప్రేమయే దైవము- అను సత్య సిద్ధాంతము నెల్లర కెఱుక పఱచినాఁడు.

## శ్రీ సాయి మ న న ము :-

'మన - జ్ఞానే- ' యను వ్యుత్పత్తి ననుసరించి మననము = చింతనము- అను అర్థము బోధపడు చున్నది. జ్ఞాన స్వరూపమై పాప్యమగు వస్తువును గూర్చిన చింతనము- మననము. 'సాయి'-'సాఈ '- అను పదమునకు సాయీ నామ నిర్వచనము ప్రథమ సర్గమున రెండవ పద్యమునఁ దెలిపి యుంటిని.

సంస్కృత భాషయందు 'స్వామి ' అను శబ్దమునకు హిందీ వికృతి 'సాఈ ' అని నిఘంటువు లందు దెలుపఁ బడినది. దీని ననుసరించియె గోస్వామి - గోసాఈ- గోసాయీ- అను పదములు నిష్పన్నము లైనవి. భగవంతుఁడు జగత్ప్రభువు- జగన్నాథుఁడు కావున - ' స్వామి - సాయీ - ' అగు చున్నాఁడు. 'బాబా ' అనిన- 'పిత ' అని అర్థము. భగవానుఁడు జగత్పిత. బాబా - శబ్దమున మాధుర్య ప్రేమ లుట్టి పడుచుండును. జగన్నాథుఁడు - జగత్పిత యగు ఏవ్యక్తి కలఁడో ఆ వ్యక్తి 'సాయీబాబా .' అగుచున్నాఁడు. ప్రపంచమున సాధువులు- గోసాయీలు. ( గోస్వాములు ) వేనను వేలుండినను. 'సాయీబాబా ' అనే అభిధానము 'శిర్డి ' యందవతరించిన ఆ సచ్చిదానందాత్మక తత్త్వమునకే

అన్వర్థాభి ధానమైనది. పూర్వభవమున (కాశీ) రామానంద యోగియై, శ్రీ వేంకటేశావ తారమను ప్రసిద్ధి గాంచిన శ్రీ గోపాలరావు దేశముఖ్ - ( సేలునందు- శ్రీ వేంకటేశ ) సద్గురు కృపా కటాక్ష వీక్షణమున వర్ధిల్లి సంపూర్ణ సిద్ధులు అధికారము వడసి అధికార పురుషుండై సకల జీవుల సముద్ధరించుటకు శిర్డియందు వెలసినవాఁడు శ్రీసాయీ బాబా.

" నామ చింతామణియ సాయి నామమొందు
నముల చైతన్య రస విగ్రహంబు సాయి;
పూర్ణముక్తుఁడు శుద్ధుఁడై పొలుచు శ్రితుఁడు
నామ నామినులకు భేద మేమి లేమి "

( శ్రీ సాయి మననము - ప్రథమ సర్గము, ६ర )

శ్రీరామ - శ్రీకృష్ణ - అవతారము లందు వలె శ్రీసాయీ అవతారమునందు నామ- నామినుల శక్తి మహాత్త్వము కలిగినది. అట్టిశక్తి ఒకరిచ్చినదికాదు. స్వతస్సిద్ధముగ కలిగినదే అది ఈశ్వరేచ్ఛ. నామికంటె నామమునఅద్భుతశక్తి గలదు. నామి చేకూర్పఁజాలనిది నామము చేకూర్పఁగలదు. సాకార బ్రహ్మము- నామి- అవతార సమాప్తి నొంది యదృశ్యమైనను నామము మాత్రము చిరస్థాయిగ నిలుచును. నామియందున్న శక్తులకంటె నామము నందు అధిక శక్తులు గలవు. నామ బలమున నామి ఆకర్షింపఁ బడును. నామికంటె నామమే జీవిని ఘోర సంసార పారావారమును దాటింప సమర్థమైనది.

బాబా 40 సంవత్సరములకుఁ బూర్వము భౌతిక దేహము విడిచి నాఁడు గదా? మనల నెట్లుద్ధరింపఁ గలఁడని సందియ మొందఁబనిలేదు. నామబలమున-ఏక్షణమున భక్తుఁడు పిలుచునో ఆక్షణమున భక్తునిఁ జేరి రక్షణ మొసఁగును. భౌతిక దేహము నందున్నప్పటికంటె మిక్కిలిగ, భౌతిక దేహము విడచిన తరువాత తన ఆశ్రితుల కెల్ల వేళల నెల్ల విధముల రక్షణ మొసఁగఁగలఁడు. ఆ 'సాయీ' నామము నందలి బీజాక్షర సంపుటీకరణ మాహాత్మ్యము అద్భుతము. అనుభవైక వేద్యము. 'సాయీ' నామము స్మరించుటకు పలుకుటకు ఎంతస్వాదువు - ఎంతహృద్యముగ నుండునో దానిని రుచి చూచినవారికే వేద్యము. ఈవిషయమును గూర్చి శ్రీసాయీ స్మరణము నందిట్లు పలికితిని.

ఏ యయ్యల్ ముదమారఁగా నిడిరొ నీకీపేరు ! సుశ్రేయమై
ధ్యేయంబై సకలార్థదంబయి రసాధిష్ఠానమై శ్రావ్యమై
హాయిం గూర్చుఁ దలంచినన్ వినిన నోరారఁ జపింపంగ నీ
'సాయీ' ద్వ్యక్షర మెల్ల జీవులకు విశ్వంబాదు శిర్డీశ్వరా!

* * * * * *

బాబా! 'సాయి' పదంబు నీకతగు నన్వర్థాభిధానంబునై
ప్రాబల్యంబును గాంచు నెల్లెడ సమర్థంబౌచు సందేహమే
లా? బీజాక్షర సంపుటీ కరణ మాహాత్మ్యం బగమ్యంబు; స
త్తా బాహుళ్య మచింత్యమై పఱగు నంతర్యామి! శిర్డీశ్వరా!

( శ్రీ సాయి బాబా పూజాస్తవములు - శ్రీ సాయి స్మరణ. )

కీ॥ శే॥ పూజ్యశ్రీ. బి. వి. నరసింహస్వామిగారు ( President, All India Sai Samaj ) శ్రీ సాయీ నామమే దొకరూపమున భక్తులు స్మరించి తరించుటకు వివిధ పురాణాదు లందుఁగల భగవానుని స్తోత్రములను శ్రీ సాయీ నాథుని పరముగ సమన్వ యించుచు నాయీ శ్లోకాముల నేర్చి కూర్చి ' సాయీ నాథ మననము ' అను పేర ప్రచురించిరి. దానిని తెలుఁగునఁ బలుకుమని నాకొసఁ తిచ్చిరి. (ఆవిషయము తొలుత వచించితిని.)

సాయీ మననము రచించు సమయమున నొక పట్టున "దీనిని నేనురచింపఁగలనా"? యని సంశ యించితిని. ఆ రాత్రి స్వప్నము-ఒక సభ జరుగు చున్నది. పలువురు భక్తులుచేరిరి. బాబా వచ్చు చున్నాఁడని ఎవరో చెప్పిరి. అంతలో సాయీ ప్రభువు రానే వచ్చెను. బాబా పాదముల వ్రాలి మ్రొక్కి తిని. అభయ హస్తమున బాబా స్పృశించెను. బాబా ఆగ్రస నాసీనుఁడయ్యెను. ఆసభలో నన్ను పన్యసింపుమనిరి " బాబా! నీయెదుట నేను పలుకఁగలనా ? సాహసముగాదా ? నేనేమి పలుకఁగలను?"– అని మనవి చేసికొంటిని. బాబా చిఱు నవ్వు నవ్వి " బిడ్డా! ఏమి భయము లేదు. నేను నీ ప్రక్కన నుండ జంక నేల? పలుకుము–సంశయ పడకుము"-అని చెప్పెను. అంత " దర్శనా దేవ సాధవః " – " సాధు సందర్శనము మాత్రి సకల మొదవు " అను మాటలు నానోటినుండి వెడలినవి. నిద్ర మేల్కొంటిని. కావున నివి యన్నియు బాబా

పలికించిన పలుకులుగాని, నాసమర్థత లేశమేని లేదని మనవి చేయు చున్నాఁడను.

స్వోదర కుటుంబ పోషణకై వ్యయ పెట్టఁ దగిన కాలముగతించినను శేషించిన కాలము నేలవమైనభగవంతునిఁ గీర్తించి మానవులు తరించుటకే పూర్వీకులు, సర్వ జనోద్ధరణాభిలాషులగు వ్యాసాదులు పెక్కు పురాణముల రచించి యాయా తావుల భగవంతుని స్తోత్రములఁ గూర్చిరి. ఏరూపమున నైన భగవన్నామము స్మరించి నరులు తరించ వలయుననియే వారి యాశయము. శ్రీరామ – శ్రీకృష్ణ–శ్రీసాయీ మొదలగు పదముల భేదములను పాటింపక తచ్ఛబ్ద వాచ్యమగు నేవస్తువు గలదో ఆవస్తువునే దృష్టి యందుంచికొని మనస్సును ప్రపంచకాభి ముఖముఁ గానీయక దైవాభిముఖము చేయుటయే 'మననము' యొక్క యుద్దేశము. సాధన చతుష్టయములో 'మననము' రెండవది. పెద్దలవలన వినిన యర్థమును (శ్రవణమును) గూర్చి చింతించుటయే 'మననము'. దానివలన 'నిధి–ధ్యాసలు' అలవడును. దాని మూలమున పరవస్తువు నెఱిఁగి పడయుటకు జీవి పాత్రుఁడగును.

శ్రీ భగవానుని కరుణామృత రస ప్రవాహము సర్వదా సర్వథా ప్రవహించుచునే యుండును. సుకృత లేశము గలజీవి యంజలి పుటమునుబట్టి యా యమృత రసమును గ్రోలి తరించుచుండును. అభాగ్యుఁడు దాని దఱిఁ జేరక ఖాత కోదకములఁ గ్రోలుచుండును.

'నామ స్మరణా దన్యోపాయం నహి పశ్యామో భవ తరణే' సంసారసాగరమును తరించుటకు భగవానుని నామ స్మరణముకంటె వేఱుమార్గము లేదు. ఏదోఒక రూపమున శ్రీ సాయీ నామమును స్మరించి తరించుటకే శ్రీ సాయీ మననము తెనుఁగునఁ బలికి సోదర భక్తులకు సమర్పించు చుంటిని.

## శ్రీ సమర్థ సద్గురుదేవుఁడు సాయీప్రభువు భక్తుల నుద్ధరించు విధము.

### అవతారములు — సమర్థ సద్గురువులు

సాధు సంరక్షణము ధర్మస్థాపనము కొఱకు భగవానుఁడు ఆయా దేశముల నాయాకాలముల నవతరించు చుండును. ఈ యవతారము లేయొక్కజీవినో యుద్ధరించు పని పూనవు. మానవ ప్రపంచమున అధర్మమును రూపుమాపి ధర్మమును సంస్థాపించుట వాని ప్రధానకార్యము. అట్టి యవతారములకు సహాయభూతులై వారి పనులందుఁ బాల్గొనుటకు సమర్థసద్గురువు లుద్భవింతురు. ఆ భగవానుని అపార సామర్థ్య జ్ఞానానందముల వారు వడసి, ప్రపంచమున నాయాజీవులఁ జేరి వారిని సముద్ధరించు చుందురు. భగవదవతారములకు వీరు భిన్నులు కారు. ఆ యవతార మూర్తుల సేవించిన నెట్టి ఫలమో సమర్థ సద్గురువులను సేవించినను

అట్టిఫలమే జీవులకుఁ గలుగుచుండును. అపార సచ్చిదానంద పూర్ణులగు సమర్థ సద్గురువులలో 'శ్రీ సాయీ బాబా' యొకఁడు. అవతారమనిన సమర్థ సద్గురువనిన - ప్రత్యక్ష దైవమే కాని వేఱు కాదు. అని మనము యాథార్థిగ తెలిసికొనఁ దగును. జీవిని 'సత్' శబ్ద వాచ్యుఁడగు పరమాత్మను బ్రాపింపఁజేయఁ జాలిన సమర్థుడు కావున 'సద్గురువు' అని పిలువఁబడుచున్నాఁడు.

సమర్థ సద్గురువు జీవేశ్వరుల కైక్య విధానమును ప్రాప్తింపఁజేసి జీవిని బంధ విముక్తునిఁ గావింపఁ గలఁడు. ఈ సృష్టియందుఁగల జీవులెల్లరు నొకజన్మమునుండి మరియొక జన్మము పడయుచుందురు. జీవి పరమాత్మ్యగనే యయ్యు మాయాబలమున విడివడిన వాఁడయ్యెను. జీవులు వారి వారి కర్మ పరంపరలచే అజ్ఞాన మంతకంత కధికమగుటవలన ఈ సంసార చక్రమున నతివేగమున పరిభ్రమించుచుందురు. దీనినుండి విడివడుటకు జీవులకు సామర్థ్యము లేదు. వారివారి కర్మ వాసనలచే ప్రేరేపింపఁబడి యంతకంత కెక్కుడుగ కామాసక్తులగుదురు. కర్మవాసనా రూపమగు సంసార చక్రము జీవులను దన పిడికిటఁ బట్టియుంచును. నిస్సహాయులగు జీవులు విడివడనేరక వనరుచుందురు. విడివడుటకు ప్రయత్నముఁ గావించువారయ్యు, నంతకంత కధికమగు బంధముఁ గల్పించుకొనుచు నీ సంసారచక్రమున పరిభ్రమించుచుందురు. అట్టి బంధములనుండి జీవులను ముక్తులఁ గావింపఁ

జాలినవారు భగవదవతారులు, తదభిన్నులగు సమర్థ సద్గురువులు. దైవముకంటె అవతారమెట్లు భిన్నముకాదో అవతారముకంటె సమర్థ సద్గురువు భిన్నుఁడు కాఁడు. కావున సమర్థ సద్గురువు 'ప్రత్యక్ష దైవము' - 'అపాంతరాత్మ' - అగుచున్నాఁడు.

ఇట్టి సమర్థ సద్గురువుల శక్తిసామర్థ్యములు ప్రపంచ దృష్టినిఁ జూచువారికి, మాంత్రికుల, గారడీల, ఐంద్రజాలికుల శక్తులవలె గోచరించును. ఈ రెండు తెగలవారి సామర్థ్యములు-పుట్టువు, స్వభావము, పరిమాణములు, ప్రయోగ కారణాదులచే భిన్నము లగుచున్నవి. ఐంద్రజాలికులు మొదలగువారు వారివారి శక్తుల నతి ప్రయాసమున నార్జింతురు. ఆశక్తులు దేశకాలాదులచే పరిమితములు. అట్టి శక్తి ప్రదర్శనములు స్వప్రయోజన మూలములు. సమర సద్గురువు లట్టి శక్తులకై ప్రయాస పడవలసిన పనిలేదు. అవి వారివారి పరిపూర్ణ స్థితిప్రాప్తిచే సహజముగ కలుగునవి. వానిని ప్రదర్శించుటకు వారు కష్టపడవలసిన పనిలేదు. ఆశక్తులేదొక తెగకు - తరగతికి మాత్రము సంబంధించునవి కావు. అష్టసిద్ధులని చెప్పఁబడు "అణిమాదిసిద్ధులు" సైతము సమర్థసద్గురువుల శక్తులతో సరిపోల్పఁదగవు. సమర్థ సద్గురువు లాయాజీవులయెడ ప్రదర్శించు అద్భుతశక్తులు కేవలము అవ్యాజ కరుణా హైతుకములు. కాని మఱియొండు విధము కాదు.

అట్టి సమర్థ సద్గురువుల కరుణకుఁ బాత్రిమైనజీవి క్రమముగ పరమాత్మ ప్రాప్తియం దున్నత స్థానము పడయుచుండును.

## సమర్థ సద్గురువులు—వారిపద్ధతులు

సమర్థ సద్గురువులు జీవుల నుద్ధరించు విధానములఁ బరిశీలింతము. సమర్థ సద్గురు దర్శనభాగ్యము జీవి తన 'ప్రవృత్తి' మార్గమును వదలి 'నివృత్తి' మార్గమున కభిముఖ మయ్యెనని తెలుపును.

జీవి జీవత్వమేల పొందెను ? స్వస్వరూపమును - 'తాను బ్రహ్మము' - అను ఎఱుకను గోల్పోయి పరివర్తిత గుణబద్ధుడై - జీవియై సంసారమునఁ జిక్కువడినాఁడు. ఆదియందుఁ గల బ్రహ్మస్థితి వీచీతరంగాది రహిత ప్రశాంత సముద్రమువంటిది. గుణ క్రమ భిన్నము - ఆ ప్రశాంత సముద్రములోని చిన్నసుడి - (అల) - ఈ సుడి (అల) యే జీవి. అదియే తొలుత అజ్ఞానము. ఆ సుడి - జీవి - తాను ప్రశాంత సముద్రమునకు భిన్నమను భావమేర్పడి, తన్ను వేఱుగఁ జూచినాఁడు. సద్గురువు ఆజీవి భిన్నతాస్థితికిఁ బూర్వమునఁ గల స్థితి నెఱుకపఱచును. ఆసుడి (అల) కి పూర్వము తరువాత జలమనియే సద్గురువు బోధపఱచును. ఆ సత్యము నెఱిఁగిన - (అల) - జీవి - ఆశాంత సముద్రములోని భాగముగఁ దెలిసికొని ప్రశాంతి నొందును. పూర్వ ప్రశాంతిని

సద్గురువు అనుగ్రహమునఁ బడయును. ఇది సద్గురువు చేయు కార్యము. ఆవిధానముఁ బరిశీలించుదము.

## ప్రథమ సహాయము :

జీవి తన పురాకృత కర్మభారమున క్రుంగియున్నాడు. ఆ కర్మభారము వానిని క్రుంగఁదీసి సంసారమున నంటఁ బెట్టునది. జీవి తాను విత్తిన సుఖ దుఃఖ ఫలముల ననుభవింపవలయును. ఒక బరువును దింపుకొనఁ బ్రయత్నించు జీవి మఱి రెండు క్రొత్తబరువు లెత్తుకొను చున్నాఁడు. ఇట్లు క్రమముగ కర్మములఁ బెక్కుగావించి భారాధిక్యతఁ బొందు చుండును. వాని హృదయ దౌర్బల్యము - విస్పష్ట దృష్టి లేమి - వానిని సరియగు మార్గము నెఱిఁగి యామార్గమునఁ బ్రవర్తింపనీయదు. ఆ జీవికి యథార్థస్థితిఁ దెలిపి, వానినిఁ జక్కదిద్ది, సరియైన మార్గమున నడిపింపఁ గలవాని సహాయము కావలయును. అట్టి నిర్దేశకుఁడు నియంతయు నగు నాతఁడే సద్గురువు. ఈ కర్మబద్ధుఁడగు జీవికి అట్టి సద్గురువు నేవిధముగ నాశ్రయింపవలయునో అదియును దెలియదు. ఆ జీవి పురాకృత పుణ్య లేశముననో - పూర్వ భవముల సాధు దర్శన స్పర్శన సంభాషణ సేవాభాగ్య విశేషముననో సద్గురు వట్టివానిపై తన నిర్హేతుక ప్రేమ నెఱపి, వానికిఁ దన్నుఁజేరు నవకాశముఁ గల్పించును. అట్టి యదృచ్ఛత పరిస్థితులలో సుకృత లేశము వడసిన ఆ జీవిని సంసార భయద చక్ర భ్రమణమునుండి సద్గురువు తప్పించును. ఆ సద్గురువు

నందా జీవికి ప్రేమ గౌరవ కృతజ్ఞతలు జనించును. ఇతరజీవు లకు ఆ సద్గురువునకుఁ గల భేదము గోచరించును.

## అనంతర సహాయము :

ఈ విధముగ జీవి సమర్థ సద్గురువునందు మనస్సు నిలిపి ప్రేమింప మొదలిడును. వీని ప్రేమ కనుగుణముగ సద్గురువు తన యపార కరుణాప్రేమ శక్తి సామర్థ్యముల నాజీవిపై నంతకంత కధికముగఁ బ్రకటించును. ఆ సద్గురువు కరుణ ఆ జీవిని పాపకర్మలకు విముఖునిఁ గావించి, పుణ్య సంపదలఁ బెంపుఁగూర్చు నేవియో కొన్ని మంచిపనులఁజేయఁ బనుచును. మంచిపను లెక్కువ చేసిన కొలఁది జీవి పాప కర్మ భారము తగ్గించుకొనును. ఆ సద్గురు కరుణాలేశము అట్టి జీవిని పురాకృత సంచితాగామాది కర్మఫలముల ఈ జన్మ మందే తోడ్తో స్వల్పముగ ననుభవింపఁజేసి కర్మ పరి పూర్తము చేయును. ఈ యెడ జీవి యితోఽధిక పుణ్య కర్మముల నిష్కామబుద్ధితోఁ గావించును. అట్టి సత్కర్మ ములు తమో రాజస గుణములనుండి జీవిని దూరముచేసినను సత్వ గుణముచే బద్ధునిఁగావించి యుత్తమజన్మలఁ గూర్చి దేవాదిలోక సుఖము లనుభవింపఁ జేయును. ఈ సాత్విక బంధము సైతము పిదులవలయును.

కావున సద్గురువు జీవిని పుణ్యకర్మవుల నుండియు వినుక్తునిఁగాఁ జేయును. జీవి యట్టి పుణ్యకర్మము లొనర్చుట

కంటె నున్నతస్థితియందు – పరమాత్మ ప్రాప్తియందే దృష్టి కలిగి యుండవలయును. సద్గురువును నెఱనమ్మి, ప్రేమించి, సర్వ సమర్పణము గావింపవలయును. సంపూర్ణ శరణాగతిఁ జేయనగును. సద్గురువునందు మనసు లయము చేయుట మంచిదే – కాని, ప్రాథమిక స్థితియందుఁ దాను గురువును ప్రేమించి, తన కుచితమగు సేవ గావించుచుఁ దానేవో కొన్ని ప్రశంస నీయములగు సత్కార్యములఁ గావించుచున్నాఁడ నను తలఁపు గలిగించును. అది క్రమముగ స్వార్థరహిత బుద్ధిని సమకూర్చి, కర్మఫలము నాదపేక్షను దొలఁగించును. అతని అజ్ఞానము పూర్తిగఁ దొలఁగదు. తానొక నిమిత్త మాత్రుఁడనని, తాను సద్గురు ప్రేరణచే నాయా పనులఁ గావించుచున్నాఁడనని తలంచును. ఈ భావనకూడ జీవికి తొలఁగ వలయును. సర్వార్పణముఁ గావించి తాను గురువునందైక్యము నొందవలయును.

## ఆత్మార్పణము—ఐక్యము :

ఈ రెండు నొకటియే. భేద మతిస్వల్పము. ఆత్మార్పణమున జీవి తన అకించనత్వమును బ్రదర్శించును. అహంతను బోఁద్రోయును. ఐక్యతాస్థితి కవి యవసరములేదు. ఐక్యత ఆత్మార్పణఫలము కావచ్చును. కాని దానికారణము గాఁజాలదు. ఐక్యత ఫలము జీవి తాను వేఱు – అను భావనఁ గలిగించు మాయను శమింపఁ జేయుటయే. ఆత్మార్పణము గుణా

సామరస్యమును గూర్చి, జీవస్థితి నొందినప్పటి చంచలతను దొలఁగించి ప్రశాంతస్థితిఁ జేకూర్చును.

## ఆత్మార్పణము :

సద్గురువునందు భక్తి పెంపొందిన జీవి ఆత్మార్పణము గావించును. ప్రపంచమంతయు నావరించిన విద్యుద్యంత్రము విద్యుదణువు నాకర్షించువిధము దీనికిఁ బోల్పనగును. విద్యుదణువగు భక్తుఁడు విద్యుద్యంత్రమగు సద్గురువు శక్తిచే తాను తనస్థితినుండి ముందుకు జరుగుచున్నట్లు భావించును. 'అట్టి స్థితిలో ఆత్మార్పణ మెట్లు గావింపనగునా'? - యని భక్తుఁడు తలంచవచ్చును.

ఈ విషయము మఱియొక విధముగఁ బరిశీలింతము. జీవియగు భక్తుఁడు ప్రథమమునఁ దాను తన గురుదేవుఁడు భిన్నులమను తలంపున (గురువు తన దేహమునకు వెలుపల నుండెననుబుద్ధితో) గురువునందు భక్తి చేయుచుండును. అట్టి స్థితిలో జీవి రజస్తమో గుణబద్ధుఁడై, దేహబుద్ధి గలిగి (దేహమే తానను బుద్ధిగలిగి) యుండును. సద్గురు సేవచే భక్తి పెంపొందిన కొలఁది, నిష్కామ స్వార్థరహిత సత్కృతులు పొనరించిన పిదప, రాజసిక తామసిక భావములు శమించిన జీవికి దేహాత్మబుద్ధి నశించును.

పిదప ద్వైతమునుగూర్చిన తలంపులు విరివియై, గురు దైవముల ఆధ్యాత్మిక తత్త్వ ప్రమాణము విస్తృతినొంది,

ఆవరణ శూన్యమై విశ్వ వ్యాప్తినొందును. గురు దైవమును దేహమాత్రునిగఁ బరికింపఁడు, విశ్వాంతర్యామిగ గుర్తించును. సర్వ భూత హృదయాంతర్వర్తిగ గురువు తోఁచును. ఆ భక్తుఁడు (జీవి) తన హృదయమందు సద్గురువును జూడనేర్చును. తన హృదయాకాశమున గురుదైవమును జూచును-అనుభవించును-ఆనందించును. సమర్థ సద్గురువు తన అపార మహిమచే తన ఆశ్రితునకు యథార్థ స్వరూపము ఎఱుక పఱచును. హృదయాంతర్గతుఁడగు సద్గురు వీక్షణమందేని చైతన్య రహితుఁడుగ (స్తబ్ధుఁడుగ) నుండఁడు. గురుదేవుని సన్నిహితత్వ దృఢభావ మాజీవి జీవత్వమును క్రమముగ గ్రసించును. ఇదియే యితరుల దృష్టిలో జీవి చేయు ఆత్మార్పణము. సకల పురాకృత శుభాఽశుభకర్మములు (ఆగామి సంచిత ప్రారబ్ధములు) ఆయాత్మార్పణముచే గ్రసింపఁబడుచున్నవి.

## తుదిమెట్టు :

జీవి అభ్యున్నతస్థితికిఁ (గమ్యస్థానమునకు) జేరుటకు కర్మములు నశించినమాత్రము చాలదు. కర్మవాసనయు (తిరిగి కర్మములు చేయవలయునను తలంపును) నశింపవలయును. ఐహికాముష్మిక సంబంధములగు విషయములు పొందవలయునను కోరికయే 'వాసన' యనఁబడును. ఈవాసనను మిక్కిలి బలీయము - పవిత్రము - నిర్మలమగు ప్రేమ (ప్రాపంచక ప్రేమకంటె భిన్నమైన - ఉత్తమప్రేమ) చేతనే

గ్రిసింపవలయును. ఆ ప్రేమ యిదివరలోఁ దెలుపఁబడిన గురుదేవునియందు ప్రేమయే యట్టి పనికిఁజాలినది. ఆ ప్రేమయే సంపూర్ణాత్మార్పణ స్థితిగ పరిణమించును. అట్టి ఆత్మార్పణమే కర్మవాసనను సాంతముగఁ దొలఁగించును. వాసన నశించిన అజ్ఞానమిఁక కలుగఁబోదు. భయంకర సంసార చక్ర భ్రమణమింక లేదు. జీవి పరమాత్మయందు లీనమగు స్థితి పూర్తియగును. సమర్థ సద్గురుఁడు తన వెలుపల నున్నట్లు భావించిన జీవి ఆస్థితిలో వెలిని, లోపల ఎల్లయెడల నున్నట్లెఱుఁగుకు. జీవి, సద్గురువు, పరమాత్మ 'ఏకము, సత్యముఁ,' అను ఎఱుక గలుగును. ఇదియే పరమార్థము.

---

"అవతారంబులు-సద్గురూత్తములు, ప్రత్యక్షంబునా దైవ; మ
ట్లవుటన్ వారికొలందు లెన్నఁదగ, దవ్యాజాను రాగాన నే
కవిధిన్ జీవులనుద్ధరించుటకు లోకంబందు వర్తింతుర్; వా
రెవరేన్ బ్రాప్యులటంచుఁ దెల్పనౌకా? ఏమిరా, నిన్ను పే
క్షింతునా?"

సమర్థ సద్గురుదేవు - శ్రీ సాయిప్రభు నామస్మరణ మననములకంటె జీవికి తరణోపాయము లేదు. కావున నా యథాశక్తిని శ్రీ సాయినాథుఁడు పలికించిన విధమున ఈ కృతినిఁ బలికి సోదర భక్తులకు సమర్పించితిని. ఇందలి గుణములను మాత్రము గాని దోసములను విస్మరించి నన్ను కృతకృత్యునిఁ జేయుఁడని భక్తజనుల నెల్లఱను వినయమునఁ బ్రార్థించువాఁడను.

శ్రీ సాయీప్రభువు సంపూర్ణానుగ్రహము వడసి, బాబానుగూర్చి పలుగ్రంథముల రచించి ప్రచురించి, అఖిల భారత సాయీ సంఘాధ్యక్షుఁడై శ్రీ సాయీనాథుని అనుగ్రహము దక్షిణ భారతీయు లందఱకు ప్రసరింపఁజేసి కీర్తికాయులైన పూజ్యశ్రీ బి. వి. నరసింహస్వామిగారికి అనేక ధన్యవాదము లర్పించువాఁడను.

ఈ కృతిని శ్రీ సాయీభక్తుల కెఱుకపఱచి, ఆశీస్సులుప్రసాదించిన శ్రీసాయీ భక్తాగ్రగణ్యులు-పూజ్యశ్రీ స్వామి కేశవయ్యాజీ గారికి (షినాయ్‌నగర్ - మద్రాసు) నా కృతజ్ఞతాభి వందనములు సమర్పించు చున్నాఁడను.

నా యీ జీవితమున బాల్యదశయందే అధ్యాత్మిక ప్రబోధము కల్పించిన చిరకాల ఆప్తుఁడగు శ్రీ బందా ఆది నారాయణగారికి అనేక నమస్కృతు లర్పించు వాఁడను. నాయందవ్యాజప్రేమ వహించి శ్రీ సాయీబాబా కృతుల ప్రచురణమునకు సర్వవిధముల ప్రోత్సహించుచున్న మిత్రము లగు చి॥ శ్రీ రావుల దేవేంద్రనాథము పంతులు గారిని (పేరాల) చి॥ శ్రీ వేమూరి వెంకటేశ్వర్లుగారిని (Advocate Repalle) శ్రీ సాయీప్రభువు సర్వదా సర్వథా రక్షించు గాత మని ప్రార్థించువాఁడను.

## కృతి ప్రచురణ విషయము :

శ్రీ సాయిప్రభువు అనుగ్రహలేశమున 1944 సంవత్సరము నుండి బాబా పలికించిన విధమున ఏవియో కొలఁది కృతులు పలికినాఁడను. గ్రంథములు పలుకుట లోకవెత్తు. వానిని ప్రచురించుటలు మఱియొక యెత్తు. మొదటిది బుద్ధి సాధ్యము. రెండవది ధనసాధ్యము. రెండును దైవాధీనములే. బాబా పలికించిన కృతులలో నేది ముందవసరమో దానిని ముద్రింపింతునని నా మిత్రుఁడు శ్రీ రావినూతల శ్రీరాములుగారు (Head master-B.H. School వల్లభాపురము తెనాలి తాలూకా) నాకుఁ దెలిపిరి. బాబాభక్తులు నిత్యము పూజించి ధ్యానించుటకు 'శ్రీ సాయిబాబా పూజాస్తవములు' ముద్రింపించుఁడని కోరియుంటిని. వారు మాట నిచ్చిన ప్రకారము 1-7-57 నాటికి వేయిప్రతులు ముద్రింపించి నాకొసఁగిరి. శ్రీ సాయిలీలా ప్రచురణములలో రెండవకృతి 'శ్రీకృష్ణ కర్ణామృతము' నామేనత్తగారి కుమారుఁడు చి॥ శ్రీ ఆదిపూడి శ్రీకృష్ణమూర్తి (A. S. Krishna-Guntur) వేయిప్రతులు ముద్రింపించి సహాయముచేసెను.

1957 సంవత్సరము సెప్టెంబరు నెల 'సాయిసుధ' మాసపత్రికలో శ్రీ డి. భీమారావుగారు (President All India Sai Samaj Madras) 'శ్రీ సాయిబాబా పూజాస్తవములు' గ్రంథముచు గూర్చి (Review) విమర్శ ప్రచు

రించి గొప్ప సహాయము చేసిరి. దానిని చదివిన బాబా భక్తులు ఆయా జిల్లాలలోనివారు తక్కిన కృతులుగూడ ప్రచురింపుడని ప్రోత్సహించిరి. ఇదియు శ్రీ సాయీప్రభు ప్రేరణయే యని నాఅసమర్థతను వారలకు దెలిపియుంటిని. అచ్చుకావలసిన కృతులలో ముందు శ్రీ సాయీమననము ముద్రింపించుటకు సంకల్పించితిని. దానికి షుమారు రు 450/-లు అంచనా వేయబడినది. 45 గురు పోషకులు రు 10/-లు చొప్పున ధన సహాయము చేసిన శ్రీ సాయీ మననము ముద్రింపించి శ్రీ సాయీబాబా భక్తసమాజము లకు - పూజామందిరములకు-భక్తులకు సమర్పింతునని మనవి చేసియుంటిని. ఆయాజిల్లాలలోని బాబా భక్తులు కలువురు ఉత్తరములువ్రాసిరి. షుమారు 250 మంది భక్తులకు, వారు తెలిపిన వారలకు, భక్తసమాజములకు శ్రీ సాయీబాబా పూజా స్తవములు 600 ప్రతులు శ్రీకృష్ణ కర్ణామృతము 300 ప్రతులు ఉచితముగ అందించి శ్రీ సాయీమననము ముద్రణమునకై సహాయ మర్థించితిని. వారిలో పోషకుల పట్టియందు దెలిపినవారు పలువురు ధనసహాయము చేసి యుండిరి. అందు కొందరు మాత్రము వాగ్దానములు చేసిరి. వారందఱిలో పశ్చిమగోదావరి జిల్లా - క. ఇల్లిందలపర్రు వాస్తవ్యులు శ్రీ పొడిల విశ్వనాథశర్మగారు అత్యధిక ప్రేమ ఆదరణములు పఱపి శ్రీ సాయీ మననమునకుఁ బలువురు పోషకులఁ జేర్పించుటయే కాక, సామాన్య గృహస్థులై యుండియు వారు రు 116/-లు పంపినారు. వారి త్యాగము

నకు నేను ముగ్ధుఁడనైతిని. ఇది యేనాటిసంబంధమో యిట్టి ప్రియసోదరుని సమకూర్చిన శ్రీసాయీప్రభువునకే యెఱుక! ఈకృతుల కారణమున మన ఆంధ్రదేశమునఁ గల పలువురు బాబాభక్తులతో ఉత్తర ప్రత్యుత్తర రూపమునఁ జెలిమి చేసి ఆనందింపఁ గలిగితిని. శ్రీ సాయీభక్తుల సాంగత్యమున కంటెఁగోరఁదగిన భాగ్యములీ ప్రపంచమున లేవుగదా! ఇది యంతయు శ్రీ సాయీనాథుని లీల.

బాబా-ధనహీనుఁడనగు నాచే ఈకృతిరూపమగు సేవ చేయింపఁదలంచెను. శ్రీ సాయీప్రభువే యీ పోషకుల నందఱ నేరికోరి తెచ్చికొనినాఁడు. పోషకులఁ జేర్పించుటకు పైని తెలిపిన పుస్తకములు భక్తులకందించుటకు పోష్టుఖర్చులకైతేనేమి, రాకపోకలకు రైలుబండ్ల ఇతరఖర్చులకైతేనేమి రు 200/-లు పైగా వ్యయము చేయనలసి వచ్చినవి. శ్రీ సాయీమననము ముద్రణమునకు ధన సహాయము చేసిన పోషకులందఱకు నా కృతజ్ఞతాభి వందనము లర్పించుచు వారినెల్లఱను సర్వనియంతయు - సర్వవ్యాపకుఁడు సర్వసమర్థుఁడగు శ్రీ సాయీనాథుఁడు చిరాయురారోగ్య భోగ భాగ్య వంశాభివృద్ధుల ప్రసాదించి, యెల్లవేళల రక్షించుగాత మని ప్రార్థించువాఁడను.

*    *    *    *    *

పలుకన్ వచ్చు ప్రియోక్తులెన్నయిన, ద్రవ్యత్యాగముల్
మాటలా ?
కలదో-లేదో-యెఱుంగ; నీకృతినిఁ జక్కన్ సాకినారీ వదా
న్యులు-నీబిడ్డలు; వీరిఁ, బోషకుల నాయుర్భోగ భాగ్యప్రపూ
ర్ణులుఁగాఁ బెక్కు-తరాలు ప్రోవఁగదె! బంధూ! సాయినాథ
ప్రభూ !

" లోకాస్సమస్తా స్సుఖినో భవంతు! "

ఓమ్ శ్రీ సాయీ !

ఇట్లు విన్నవించు,

భక్తజన విధేయుఁడు

బాపట్ల హనుమంతరావు

చిన్నగంజాము
21—8—58

# శ్రీ సాయీ నాథాష్టకము

అనంతా తులా తే కసే రే స్తవావే । అనంతా తులా తే కసే రే నమావే
అనంతా ముఖాచా శిణే శేష గాతా । నమస్కార సాష్టాంగ శ్రీ సాయినాథా!

స్మరావే మనీ త్వత్పదా నిత్య భావే । ఉరావే తరీ భక్తి సాధీ స్వభావే
తరావే జగా తారునీ మాయతాతా । నమస్కార సాష్టాంగ శ్రీ సాయినాథా!

వసే జో సదా దావయా సంత లీలా । దిసే అజ్ఞ లోకా పరీ జో జనాలా
పరీ అంతరీ జ్ఞాన కైవల్య దాతా । నమస్కార సాష్టాంగ శ్రీ సాయినాథా!

బరా లాధలా జన్మ హా మానవాచా । నరా సార్థకీ సాధనీ భూత సాచా
ధరూ సాయి ప్రేమా గళాయా అహంతా । నమస్కార సాష్టాంగ శ్రీ సాయినాథా!

ధరావే కరీ సాన అల్పజ్ఞ బాలా । కరావే అమ్హా ధన్య చుంబోని గాలా
ముఖీ ఘాల ప్రేమే ఖరా గ్రాస ఆతా । నమస్కార సాష్టాంగ శ్రీ సాయినాథా!

సురాదీక జ్యాంచ్యా పదా వందితాతీ । శుకాదీక జ్యాతే సమానత్వ దేతే
పదీనమ్రతాయే ప్రయాగాది తీర్థే । నమస్కార సాష్టాంగ శ్రీ సాయినాథా!

తుఝ్యా జ్యా పదా పాహతా గోపబాళీ । సదారంగవీచిత్ స్వరూపీమిళాలీ
కరీ రాసక్రీడా సవే కృష్ణనాథా । నమస్కార సాష్టాంగ శ్రీ సాయినాథా!

తులా మాగతో మాగణే ఏక ద్యావే । కరా జోడితో దీన అత్యంత భావే
భవీ మోహనీ రాజ హా తారి ఆతా । నమస్కార సాష్టాంగ శ్రీ సాయినాథా!

ఓమ్ శ్రీ సాయీ!

ఓమ్.

శ్రీ వేంకటేశాయనమః.

శ్రీ సాయీ నాథాయనమః.

# శ్రీ సాయీ మననము

(ప్రథమ సర్గము.)

## మంగళా శాసనము

శ్రీవేంకటేశ ప్రసిద్ధ స్వరూప గో
పాలసద్గురు కృపావర్ధితంబు,
క్షేత్రతీర్థవిశిష్ట శిర్డీపురస్థిత
ద్వారకామాయీప్రభాసితంబు,
చందోర్కరాది ప్రశస్త భక్త సమార్జి
తైహికాముష్మికాప్యాయనంబు,
ప్రాణిహితంకర పరమేశ దివ్యావ
తార రహస్యప్రచారకంబు,

సగుణ నిర్గుణోపాసనాసక్త ఫలము
వేదవేదాంత సిద్ధాంత విస్తృతంబు
సర్వసౌలభ్య, మాత్ర రక్షణ సమర్థ
మగుచు "శ్రీ సాయిలీల" యీజగతి వెలయు.

# శ్రీ సాయినామ నిర్వచనము

సర్వకారణమును సార్వవర్ణకమునై
తెలుపు 'స' వర్ణము తొలుతనిలిచి,
ఆకర్షణాత్మకమైనసర్వగతమునై
'ఆ' కారమదితొలిహల్లుకమరు,
క్రిమతసర్వవ్యాపకంబును పావన
మై 'య' కారంబది యవలఁబొలుచు,
వాక్ప్రసాదకరముఁబరమనిర్మలమునై
'ఈ' కారమటుపైని నెసఁగుచుండు,

పుష్టి వ్యాప్తిద 'మి' త్వమేక్ష బొసఁగు సూద.
నిగమ నిగమాంత వేద్యమై నెగడు నిదియు,
అఖిల పురుషార్థ సాధకమై వెలుంగు
ద్వ్యక్షరాత్మక "శ్రీ సాయి" తారకంబు. 2

క్షీరసాగర స్థాయి శ్రీ శేషశాయి,
ప్రణతులకు 'తాయి' శ్రీ వటపత్రశాయి,
ప్రవిమలార్థ ప్రదాయి శ్రీరంగశాయి,
మహిత శుభదాయి 'ద్వారకా మాయి సాయి'. 3

## అంజలి

శ్రీమనోజ్ఞనారాయణ నామజపము
నిండు మోదంబునఁ బొనర్చుచుండు మనమ !
జగతి ధర్మార్థకామమోక్షములు వడయ
సాయినాథ పదాంబుజాశ్రయ ముఁగనుమ. 4

సాశ్రితాభయప్రదుని, బ్రసన్నవదను,
నమల పీతాంబరధరు, శశాంకవర్ణు,
విశ్వవంద్యుఁ జతుర్భుజు విష్ణు, నెపుడు
నఖిల విఘ్నోపశాంతికై యాశ్రయింతు. 5

ఎవఁడు కరుణించు నెడ మూఁగయేనిఁ బలుకు
నెవఁడనుగ్రహించిన మృతుఁడేని బ్రతుకు,
నాదయామయు, భక్తజనానుయాయు,
శిర్డివాసు, సాయీశు, భజింతు సతము. 6

శ్రితజనంబుల నెల్ల రక్షించు పొంటె
నవతరించి, శిర్డిగ్రామమందు నలరు,
ఆదినారాయణ ప్రభుండౌ మహాత్ము
సాయిబాబున కెప్డు నంజలి ఘటింతు. 7

సకలభక్తజనాళి రక్షణముసేయ
నమల గోదావరీ తట మందు వెలసి,
సగుణ బ్రహ్మమై పొగడొందు సాయినాథు,
మ్రొక్కువాఁడను, మఱి మఱి మ్రొక్కువాఁడ. 8

ఎవని తలచేత గంగ జయింపఁబడియె,
నెవని పాదంబునందుద్భవించె గంగ;
ఎవని నెలవు గంగాతటభువివరంబొ,
యట్టి సాయీశు, వినతినై యాశ్రయింతు. 9

మొదట బ్రహ్మయై, విష్ణువై పిదప, నంత
మందున సదాశివుండునై యలరువాని,
నమలమూర్తి త్రియాత్మకుండైనవాని,
సాయినాథుని, సతతంబు సంస్తుతింతు, 10

ఎవని దివ్యనామంబుచ్చరించు మాత్ర
ప్రాప్తబహుజన్మ సంసారబంధనంబు
లన్నియొకటఁబటాపంచలై నశించు,
సకలజీవుల తాయి, నా సాయిఁగొలుతు. 11

## సాయీ నామ మహిమ.

అఖిల తపముల దానక్రియాదికముల,
నేని నామోచ్చరణ సేసి, యెవనిఁదలఁచి
యత్నకార్యసంసిద్ధిని నందుచుందు,
రట్టియచ్యుతు సాయీశు, నభినుతింతు. 12

నాదు జీవనమగు సాయినాథు దివ్య
నామ; మదె,-నామరాజ, మానామమొకటె
తారకం బంతకంటె నితరము నాకు
లేదు- గతియొండు జగమున లేదు-లేదు. 13

భవమహాభూమి రుహాబీజ భర్జనంబు,
నఖిల పుణ్యసంపదలకు నార్జనంబు,
ధర్మకింకరులకు నెల్ల తర్జనంబు,
క్షమను, శ్రీ సాయి ! సాయి ! యన్ గర్జనంబు. 14

మహిని 'శ్రీసాయి' యనెడి నామంబుగలదు
పలుక వశములునై 'నాల్క,' 'వాక్కు' గలవు,
కాని, జనసంచయంబు సంకటము లొంది
యధమ గతిఁ గాంచు, నిదియెట్టి వ్యసనకరమొ ! 15

ఎంత దుఃఖంబు ! దుఃఖంబదెంత యార !
దుఃఖములనెల్ల నిది కడు దుఃఖతరము;
గన్వకాశించి, తనచెంతఁ గ్రాలు దివ్య
సాయినామరత్నముఁ ద్రోయుజడుఁడు గలఁడె ? 16

కీర్తనీయ సాయీనామ కీర్తనంబు,
నాల్క, గలిగి యే యెడనేన్ బొనర్పఁడేసి,
మోక్షసాధని శ్రేణి దాపునకుఁజేరి
'శ్రమ' యనుచు నెక్కనేరని జడుఁడుగాఁడె ! 17

నేఁడో, లేక రేపో మరణించుఁ గాక,
భయదరౌరవ నరకమేన్ బడయనుండుఁ
గాక, శ్రీ సాయినాథునొక్కట స్మరింపఁ
జాలు నతఁడు తరించు సంసరణవార్ధి. 18

దురితంబుల్ పరువెత్తు, మోహము నుడిందున్, జిత్రగుప్తుండు వ్రే
ళ్లరుగన్ వ్రాసిన గ్రంథమంతయు వృథాయాసంబుగా నెంచు, స
త్వరుఁడై స్వాగతమిచ్చి, బ్రహ్మ కడు సంభావించు, సాయీపరే
శ్వర నామస్మరణానురక్తున కలభ్యంబింక నొందుండునే? 19

వసుధ, ధనకాంక్షచే ధనవంతుఁజేరి
పలుగతుల వేడికొను మూఢు పగిదినేని,
జనుఁడు, సాయిపాదాబ్జముల్ శరణుఁగనిన,
నివియునవియేమి! సాయుజ్యమేనిఁ బడయు. 20

వేయును నేల? పాపపరివేదన తాపము సాయిరామ భ
ద్రాయుత దివ్యకర్మ సుగుణాద్భుత నామ సుకీర్తనంబులన్
ద్రోయఁగరాదె! పాపనిరతుండు నజామిళుఁడంత్య వేళ, "నా
రాయణ! రార!" యంచు సుతునాదృతిఁబిల్చి పరంబు
నొందడే? 21

సాయినాథ! సాయీశ! శ్రీసాయిబాబ!
యనుచు నుదయాస్తమయములఁ దనుస్మరించు
జనుని పార్శ్వంబునందు శ్రీసాయినిలిచి,
యాపదలఁగాచి, శ్రితునకుఁ బ్రాపొసంగు. 22

సాయినామజపంబు నిచ్చలును జేసి,
సాయి విభుని ధ్యానంబును సలుపఁజాలు
జనుఁడు, ధర్మార్థకామమోక్షములు నాల్గు
జగతిఁబడియఁగఁజాలు నిస్సంశయముగ. 23

దురభిమానము సిగ్గును దొలఁగఁజేసి
సతము, శ్రీ సాయినామాళి సంస్మరించు
నతఁడు, తన కోటికులజులు ననుసరింపఁ
బొందుఁబర మేశు నవ్యయానంద పదము. 24

వ్యర్థముగఁ గాలమెందుఁ ద్రోయఁగఁదగదు;
ఆయువు క్షణ క్షణంబు క్షయంబునొందుఁ,
గాలుఁడొకయించుకేనియుఁ గరుణఁగనఁడు,
సాయినామసంకీర్తనల్ సలుపమేలు. 25

విశ్వసింపఁదగదు విశ్వాసమును జనుం,
డెపుడు నిలుచు, నేమొ! యెఱుఁగరాదు;
కాన, బాల్యమాదిగాఁగ శ్రీ సాయి సం
కీర్తనంబు సేయ క్షేమ కరము. 26

యముఁడు క్రూరుండు, దయలేశమైనఁ గనఁడు
పొంచి, యెప్పుడో మనుజునిఁ ద్రుంచివైచు;
సాయినాథపద ధ్యాన సక్తచిత్తుఁ
డైన మనుజుఁడు యమపీడలందఁబోఁడు. 27

సాయినాథ భక్తుండెందు జమునివలన
భయము నొకయించు కేనియుఁ బడయఁబోఁడు;
మృత్యువునకు మృత్యువగు సాయీప్రభుండు
భక్తుదఱినిల్చి, మృతివేళఁ బ్రోపొసంగు. 28

సాయి విభు గుణాసక్తులై, సాయిపాద
నీరజములెప్పుడేని ధ్యానించువారు,
కాలునేనియు, వాని కింకరులనేని(,
గనరు కలనైన(, బాప వర్జనులుగాన. 29

అకట! చింతారతుండవై యహరహంబు
మూఢ! ఖేదమివ్విధమున( బొంద నేల?
సాయినాథుని నామ సంస్మరణమున నె
దుఃఖసంచయ మొక్కట( దొల(గిపోవు. 30

సాయినాథుని దివ్యదర్శనము మాత్ర
పాపభయము వైళమ పటాపంచలగును,
స్పర్శనమున - మంగళములు సకలమొదవు,
నర్చనమున( - బ్రాపించు నవ్యయపదంబు. 31

మనసుచే వాక్కుచేత( గర్మములవలన(
బ్రాప్తమగు మనుజుని పూర్వపాపఫలము
సకలమును నాశమొందు నిస్సంశయముగ,
సాయినాథుని నామ సంస్మరణమాత్ర. 32

సాయిసద్గురువర నామ సంస్మరణము
నఖిల జగములందున మంగళాస్పదంబు;
ఎంతటియఘంబులకును సాయీశ మనన
మతిరహస్య నిష్కృతియని యరయు మెప్పుడు 33

ధ్యానమున నెద్ది కృతయుగమందు, యజ్ఞ
ములను బొనరించి త్రేతను; బూజనలిపి
ద్వాపరమునందుఁ బడసి, రద్దాని, ఁగలిని,
సాయిసంకీర్తనమునఁ గాంచంగఁగలరు. 34

సంసరణవార్ధి దాటించు సాధనంబు
లైన వ్రత యజ్ఞ వేదాధ్యయనములాది
నౌకలవి, కాలసరణి వినాశమొందు;
సాయినామ పోతంబు శాశ్వతము - దృఢము. 35

క్షితినిఁ గలివేళఁ గల్మష చిత్తులకును,
కేవలము పాప విత్తోప జీవనులకు,
సద్విధి క్రియాహీనులౌ జనులకెల్ల,
సాయినాథుని నామంబె శరణు, నిజము. 36

అఖిల వేదస్వరూపకుఁడైన యెవని
నామకీర్తన పాప ప్రణాశకరమొ,
ప్రణతి, సర్వదుఃఖైక నివారణంబొ,
యట్టి శ్రీ సాయినాథు సమాశ్రయింతు. 37

ఎట్టి సద్గతి తపములనేని లేదొ,
దేని యోగసమాధులందేని ఁగనరొ,
యట్టి సద్గతి - సులభసాధ్యంబు కలిని,
సాయినాథుని నామ సంస్మరణమునె. 38

కలియుగము పాపమూలమై చెలఁగుఁగాక,
యుత్తమంబైన గుణమిట నొకటికలదు;
జనుఁడు శ్రీసాయినాథు కీర్తనముమాత్రి
బంధములఁబాసి యవ్యయ పదముఁ బడయు. 39

కలియుగంబును బోలు యుగంబు మీఁక
లభ్యమని నమ్మెడి ముముక్షులార! మీకు;
సాయివిభు దివ్యనామ సంస్మరణమునవె
పరమపద మవలీలగఁ బడయఁగలరు. 40

ఉరు కలిపాపనిర్మథన, ముత్తమ మంగళ సన్నిధానముల్,
పరమపదాప్తికై వెడలు పాంథ ముముక్షుల త్రోవబత్తె, ము
ర్వర కవివర్యవాక్కుల విరామపదంబు, బుధైకజీవనం
బిరవగుధర్మభూమి రుహబీజము, 'సాయి' పదంబువర్ధిలుల్. 41

సాయినామము పాపఁగాఁజాలనంత
పాప మేపాపియేన్ సలుపంగనోపఁ
డనిన - నీపాపములఁగూర్చి వ్యసనమొంద
నేల? సాయినామంబు నీ పాలలేదె? 42

తస్కరుఁడు, త్రాగుఁబోతు మిత్రఘ్నుఁడరయ,
బ్రహ్మహంతయు గురుసతీరతుఁడు, మఱియు
నంగనా రాజ గో పితృహంతలెల్ల
ఘోరపాపులు, వీరలు - వీరుగాక, 43

సకల పాప రతాత్ములౌ జనులకెల్ల
"సాయి! సాయి!" యను జపమును సలుపుటొకటె
యతిరహస్యమౌ నిష్కృతియై పొసంగు;
స్వాంత మాపత్ప్రభు వశవర్తి యగునుగాన. 44

అఖిల యజ్ఞ దాన తపో జపాదికములు
పాపసంచయముల బాపనోపు; గాని,
పాపవాసన దూల్చగ వలనుపడవు,
సాయి గురుదేవ పదసమర్చనము దక్క. 45

సాధువులు న్యస్తచిత్తులు శాంతిపరులు
బ్రహ్మనిష్ఠులు లోకపావనులు; వారి
స్పర్శసోకిన మాత్రి పాపంబులడగు,
నఘు హాగుండగు హరి వారియందునుంట. 46

సాయి పదగత మానసుండై యెవండ
నన్యభక్తి భావమున నిరంతరంబు
సాయినామ జప బును సలుపుచుండు
వాని చెంతన "సాయిబాబా" వసించు. 47

నిఖిల జగముల నెల్లం ద్రృణీకరించి,
యన్నిటను నగ్రివర్తియై యావరించి,
సచ్చిదానంద మయమును, స్వచ్ఛమైన,
సాయి సద్గురునామ తేజంబు పొలుచు. 48

కడఁగి పుణ్యశ్రవణకీర్తనుఁడగు దివ్య
సాయివిభుని చరిత్రలఁ జదివి, వినెడి
సజ్జనుల మనంబుల నిల్చి, సాయినాథుఁ
డశుభములడంచి, కాపాడు ననవరతము. 49

కొలుచువారిఁ దీర్థక్షేత్రములునుగాని
మృచ్ఛిలామయ దేవతలేవిఁగాని,
పావనులఁ జేయుననుట లెప్పటికో! - యేమొ!
సాధుసందర్శనముననే సకల మొదవు. 50

శ్రేయమును గోరు జనములు సాయినాథ!
నిన్నువంటి మహాత్ము, మౌనీంద్ర వంద్య,
సర్వసత్తము భజియింప నగునుగాదె!
స్వార్థపరులు వేల్పులు; - సాధులటులఁగారు. 51

స్నానసమయమందు సాయిని దలఁపుము,
జపమున౯ స్మరింపు సాయిదేవు,
ధ్యాననిష్ఠయందుఁ దలఁపుము సాయీశు,
సాయికీర్తనంబు - సతము సలుపు. 52

సాయినాథ! సాయీశ! శ్రీసాయిబాబ!
సాయిదేవ! సాయీప్రభూ! సాయి! యనుచు,
నిచ్చలు స్మరించి కాలంబుఁ బుచ్చుపొంకె
దినములవి వచ్చిపోవుచుఁ దనరుఁగాత! 53

వాయు స్తంభన కష్టమేల? విపినావాస వ్రతంబేల? స
త్కాయంబెల్లఁ గృశింప భోజన పరిత్యాగంబుఁ గావింప నే
లా? యగ్నిప్రతతిఁ దపస్సులకునై వ్యర్థశ్రమంబేల? శ్రీ
‘సాయీరాము’నిఁ బ్రేమఁ గొల్చిన సమస్తంబుఁ బ్రసా
దింపఁడే? 54

సాయి గురువర సల్లాప సత్కథామృ
తంబుఁ గ్రోలఁగ లేని దినంబదొకటి,
దుర్దినంబుఁగ నెంచుటఁ దొడరుఁగాని,
యంబుదచ్ఛన్న - మది - దుర్దినంబు గాదు. 55

తీర్థపాదుఁడౌ శ్రీసాయి దేవు దివ్య
పాదతీర్థ సంసేవన భాగ్యమొదవు
‘భవనమే’ యిల ‘భవన’మై పరగుఁగాని,
యన్యవిధమైన నది ‘వన’ మగునుసుమ్ము. 56

సాయిపాదుకా తీర్థభస్మములు సాయి
దేవ దివ్యరూపంబులఁ దేజరిల్లు
నదియె యక్లిష్ట భవనమై యలరుఁగాని,
యన్యమేఁ ఘోరకాననం బనఁగఁబడదె? 57

తీర్థపాదుఁడౌ శ్రీసాయిదేవ దివ్య
పాదతీర్థంబు నోచని భవనచయము,
క్రూరసర్ప హరిత వృక్షోత్కరంబు
బహువిధానేక సంపద్వివర్జితంబు. 58

సజ్జనాఽసజ్జన విభేద సరణిలేక
సాయిఁగొలువుఁడీ; శ్రీసాయి శరణుఁగనుఁడీ;
సకల కామితార్థములఁ గాంచంగఁగలరు
సాయిసద్గురు కృపను నిస్సంశయముగ. 59

ఆశశాంక సూర్యాది గ్రహంబులెల్ల
యరిగి యరిగి వేసారి క్రమ్మరుచునుండు;
సాయిపాద సమర్పిత స్వాంతులెట్టి
కాలమందేని రాకపోకడలఁ గనరు. 60

కలుషమతులును, శుచిరహితులును గాక,
సాయినామముఁ గీర్తించు జనుల పాప
సంచయము వేగ వారిఁ ద్యజించిపోవు
మృగపతినిఁ గని పరువెత్తు మృగములట్లు. 61

సకల మంగళాస్పదమైన సాయినాథ
పరమపావన నామ మెవ్వాని నోటఁ
బలుకఁబడుచుండు నవ్వాని పాపసంచ
యంబులెల్ల వైళంబ భస్మంబులగును. 62

మలినచిత్తులేని సాయి సంస్మరణసేయ
వారి పాపపుంజంబులఁ బాపి ప్రోచు
సాయినాథుఁడు; మదినిఁ గాంక్ష గనకున్న
ననలము దహింపకున్నె? తన్నంటు మాత్ర! 63

సాయినామ పంచాస్య గర్జనము వినని
యంత దనుక శరీర వనాంతరమున
పాప మత్తేభములు స్వైరవర్తనముల
సంచరించుచు ఘీంకృతుల్ సలుపుచుండు. 64

నామ చింతామణియె సాయినామ మెందు,
నమల చైతన్యరస విగ్రహంబు సాయి;
పూర్ణముక్తుండు, శుద్ధుండై పొలుచు శ్రితుండు
నామ-నామినులన్ భేద మేమి లేమి. 65

సకలవిధ ఘోర కలి కల్మషములఁ బాపు
సాయి గురుదేవ నామ సంస్మరణ గనని
యంత దనుకఁ బొసంగు దేహాత్మ బుద్ధి,
యంత దనుక నిందొనరు భయప్రవృత్తి. 66

ఒక్కమా రెందొ యేగతి నున్నఁగాని
'సాయి' యను నక్షరంబుల జంటఁజేర్చి
పలుకు నతనికి వలసిన పరికరంబు
లమరు నచ్యుత స్థాన ప్రయాణమునకు. 67

'సాయి' యని యాదరమున నక్షర యుగంబు
సతతము జపించు జీవి మోక్షంబునొందు;
కల్మషాత్ములౌ జనులకీ కలియుగమున
నింక సాధనోపాయ మేదేని లేదు. 68

సంతతంబు 'సాయీ! సాయి! సాయి!' యనుచు
జపము సలుపుట మేలగు సజ్జనులకు;
అన్యనామ సహస్రి తుల్యమయి పొల్చు
సాయినామంబు,-సకలార్థ దాయకంబు. 69

'మమ' పాపములకు మూలము
క్షమ, "సాయీ" ద్వయము, యష్టకష్టపరిణి వా
రము;- "సాయీశ్శరణం
మమ"-నా,-సకలార్థ సిద్ధ మంత్రము సుమ్మా. 70

## గురుమహిమ

దైవమందు పరాభక్తిఁ దగవహించి,
దైవమటు గురునందుఁ దద్భావమూను
నామహాత్ముఁ డొక్కనికె లభ్యమగుచుండు
నఖిల వేదాంత విద్యారహస్యమెల్ల. 71

జ్ఞానదీప ప్రియుండును, గనులయెదుట
వరలు భగవానుఁడౌ గురువరునియందు
మనుజభావముఁ గనువాఁడు వినునదెల్ల
దంతి శౌచంబు పగిది వ్యర్థంబు సుమ్మి. 72

వేంకటేశ సాయీశులన్ భేదమించు
కంతయేనియుఁ బొసఁగఁబో, దట్టివారి
యిరువురం దైక్య సరణి స్మరింపఁజాలు
వాఁడు పడయును శాశ్వత బ్రహ్మపదము. 73

స్థిరుడయి భుక్తిముక్తుల విధించి, మనోహర రూపధారుఁడై,
పరమ కృపావిశేషమున భక్తులఁ బ్రోచుచు, నెల్లఁ దానయై
నగ, మిల, ధర్మసేతువునుగాచి, యధర్మముడంచి, శాంతికిన్
దెరువిడి, కర్మపాశములఁ ద్రెంచు గురూత్తము-సాయిఁ
గొల్చెదన్. 74

మందమతులు నిందించిన మాన్యులెపుడు
గురుపదాంభోరుహంబులఁ గొల్చుచుంద్రు;
భేకచయ మఱచుచున్న భృంగకులము
సేయుచుండదె? మకరంద సేవనంబు. 75

కనుగొన 'గు' శబ్దమే యంధకారమగును
తన్నిరోధకమై 'రు' శబ్దంబు పొలుచు;
అంధకార నిరోధ మహాత్వసిద్ధి
పఱగుటన్ జేసి 'గురు' వను పదము వెలయు. 76

## గురుస్తుతి.

నరుఁడుఁగఁదోఁచుచున్ గపటనాటకమున్ రచియింతు;వీవి లే
ర్పరచిన కార్యమున్ దెలియరాదు గదా ధర నెంతవారికే!
నుకు నరకోటి నీకొక ప్రియుండగువాఁడును, భేదబుద్ధిని
న్నరసెకి యప్రియుండయిన యన్యుఁడు ( గల్గఁడు సాయి
సత్ప్రభూ! 77

నరులందు నెవరికేనియు
నెఱుఁగంగారాదు నీదు కృతులెందును; ని
న్నెఱుఁగంగ నిచ్ఛగల ధీ
వరులేనియు మిగుల మోహపడుదురు, సాయీ! 78

ప్రభవమొందె సాక్షాద్భగవానుఁ డాద్యుఁ
డైన నారాయణుం డిల మానవుఁడుగ;
స్వీయ మాయచే జగము మోహింపఁ జేసి
సాయినాథుఁడై ధరణిని సంచరించు. 79

అట్టి భగవానుఁడగు సాయి యవనియందు
సంగవర్జితుఁడై నను – సంగియగును;
జ్ఞాన సంలబ్ధి లేమి నీ మానవాళి
లాఁతి మనుజునిఁగాఁగఁ దలంతు రకట! 80

ఎంత భాగ్యవిహీనులో యీజనములు
శీర్డియందుఁ జెంగటను వసించుచున్న
నించుకేని సాయీప్రభు నెఱుఁగలేరు,
మీనములు తెప్ప నెఱుఁగఁగాలేని యటుల. 81

సచ్చిదానందమయుఁడవు, సద్గురుఁడవు,
సాయినాథ! నీ చెయ్వు లాశ్చర్యకరము;
నీవు–నినుఁ జేరువారలఁ బ్రోవ మనుజుఁ
డటులఁ జరియింప జగము మోహంబుఁగనెడి! 82

సాయి గలండంబువులను,
సాయి ధరన్గలఁడు, కలఁడు సాయి నగాళిన్,
సాయిశిఖుఁ డగ్నిఁగలఁడీ
సాయీమయమగుచు నెగడు సకల జగంబుల్. 83

ధర్మసారమును నితాంత తేజముఁగల్గి
యఖిలసృష్టి మూలమగును సాయి;
పత్రములును బుష్ప ఫల సంచయంబులు
శాఖలగును జీవ సముదయంబు. 84

జ్ఞానమయము బ్రహ్మానందమైన పదము
యోగిజనములన్ దుదిఁ జేర్చుచుండుఁగాన
"సాయి" యను పరబ్రహ్మాభిధేయమైన
నామ-మన్వర్థమగు, సాయినాథ! నీకు. 85

వనధుల్ భూమి తలంబులౌ, పుడమియేన్ వారాశియౌ; మృత్కణం
బు నగంబౌ, నగమేన్ రజంబగు; తృణంబున్ వజ్రమౌ,- వజ్రమేన్
దృణమౌ; వహ్ని హిమోపలంబగు, హిమంబే నగ్నియౌ - నీదు ప
న్పున;- లీలాద్భుత కార్యధుర్య! చెయి మోడ్పుల్-నీకు, సాయీప్రభూ! 86

దానము సత్యమున్ దపము త్యాగము మైత్రియు శౌచ
మార్జవ
జ్ఞానము లెల్ల విద్యలును సద్గురు పాద సరోజ సేవయున్
జానుగ నీయెడన్ గలవు, సత్యముచే జగముల్ జయింపవే?
దీనుల నెల్ల దానములఁ దృప్తులఁ జేయవె? సాయిసద్గురూ! 87

మతి వ్యసనంబులు లేమియు,
శుచిత్వమును శీలంబు శమము సూనృతదనముల్
క్షితి నీయారు గుణంబులు
సతతము వెలిగించుఁ బూరుషర్షభ సాయిన్. 88

గానములఁ బాల్చి, శీలమునకున్ గుచుద్రై, వ్యసనంబు లేక, జీ
వనిచయ సౌఖ్య దుఃఖములఁ బాల్పడు వేళల మోదఖేదముల్
గని మది, నైరమెయ్యెడలఁ గానక, శోకనిదాఘు తాప నా
శనకరుఁడైన సాయివిభుచంద్రుని సంతత మామతించెదన్. 89

బాలకులు బుద్ధి మాలి, నిన్ భంగపఱుప
వారి నెల్లరఁ గృప క్షమింపఁగఁ బోవె?
అటుల మాల్మి ముఖ్యులు నీకు వ్యథలుఁ గూర్ప
నైచినాఁడవు, సద్భావ! సాయిదేవ! 90

అగ్నిహోత్రునివలె ననధి గమ్యుండును,
దోయధి తెఱగున దుస్తరుండు,
హార్యక్షమటు విక్రమాన్వితుండును, హిమ
నిలయునిగతి సేవనీయ పదుఁడు,

పృథివికైవడి క్షమోపేతుండు, పితరుల
సరణిని సహన విస్ఫారితుండు,
సృష్టిపథంబున సామ్యవర్తనుఁడును,
శంకరువడినిఁ బ్రసాద యుతుఁడు,

అఖిలజీవుల కాశ్రయమైనవాఁడు,
ఆదిమధ్యాంతరహితుఁడు, నవ్యయుండు,
దాస సంసరణాబ్ధి సంతరణ చరణుఁ
డైన హరి, సాయినాథుఁడై యవతరించె. 91

ఈశ్వరేశ్వరుఁడైన సాయీశ్వరుండు
ప్రకృతియందున్న దద్గుణత్రయికిఁ జిక్కఁ,
డనవరతము నాత్మస్థితుఁడై తనర్చు;
బుద్ధిచొప్పున నాశ్రయములును బోలుచు. 92

దాన యజ్ఞంబులును జప తపములెల్ల
గలుగఁజేయును ధర్మార్థ కామములనె;
సాయినాథ పదాంబుజాశ్రయమొకండె
మోక్ష ఫలముఁ బ్రసాదింప దక్షమగుచు. 93

పరమమైకాంతభక్తి తత్పరతమెచ్చి
భుక్తి ముక్తుల నొసఁగెడి పూరుషుండు
సద్గురూత్తముఁడై పొల్చు సాయినాథుఁ
డెవనికేనియు నానంద మిడఁగలేఁడె ! 94

సాయినాథ! సాయీశ్వరా! సచ్చరిత్ర!
సంశ్రితుల కభయంబు నొసంగు దీవు:
దారుణ భవాంబితాగ్ని సంతప్తులకును
కరుణ, మోక్షసుధావృష్టి గురియుచుందు. 95

విత్త సుత సతీ గేహనిమిత్త భయము
పరిభవ విచారలోభ ప్రవర్తనములు
మోహకల్పితంబులు; వీని దేహిగనడు
నిన్ను శరణొంది యభయము గన్న, సాయి! 96

సాయి సంశ్రితు లెందుఁగాంచంగఁ బోరు
దైహికాత్మిక భౌతిక తాపచయము:
సకల దుఃఖచయంబులు సమసిపోవు
సాయి సద్గురు దేవ ప్రసాదగరిమ. 97

"అచ్యుతానంత! సాయీశ!" యనెడి మంత్ర
వరము జపియింప సమకూర్చుఁ బరమశుభము:
"ఓమ్నమ" శబ్దములఁగూర్చి యొగి జపింపఁ
బడయు నారోగ్యముచు సాయిప్రభుపు కరుణ. 98

ధరణి గ్రహపీడయు, మహోత్పాతపీడ
రోగపీడయు మఱి మహాక్రూరపీడ
ద్వారకామాయిఁ గల ధుని భస్మమడచు,
సాయినాథ! సద్గురు! నమస్కారశతము. 99

## పాదోదకము.

గురు పదాంబుజ తీర్థంబు ( గోరి గోరి,
శిరము నందున సద్భక్తి ( జేర్చి చేర్చి,
సర్వతీర్థావగాహన సత్ఫలంబు (
బడయ( జాలును మనుజు(డీ పుడమియందు 100

దోషపంకంబులకు నెల్ల శోషణంబు,
జ్ఞాన తేజస్సులకు దీపనప్రదంబు,
దారుణ భవాంబురాశి సంతారకంబు,
సాదృతిని ( గోరిలు సాయి పాదోదకంబు 101

మోహ మూలంబులకును నిర్మూలనంబు,
ఘన విరక్తి శాంతుల కాదికారణంబు,
భవ భయంకర కర్మ నివారణంబు
సాదృతిని ( గోరిలు సాయిపాదోదకంబు. 102

గురు పదాబ్జోదకంబును గోరిలు ( డెపుడు,
గురువరుని భక్తి శేషము ( గొనుడి సతము,
గురుని మూర్తి ధ్యానింపుడి నిరత మెదను
గురుని స్తవముల స్మరియింప ( గోరు ( డెందు. 103

గురు నివాసంబు కాశికాపురివరంబు,
గురు పదాబ్జోదకంబు గంగోదకంబు
గురువు తారకబ్రహ్మ, నికుటవము కనుల
యెదుట ( బొడకట్టు కాశి విశ్వేశ్వరుండు. 114

ఒనర గురుపాద కమలాంక మూనుశిరము
గనుచు వెలుఁగొందు పావనాక్షయవటంబు;
పుణ్యమూలమౌ సద్గురుమూర్తి, నిక్క
మనుల తీర్థ రాజంబౌ ప్రయాగ జగతి. 105

సప్తజలధి పర్యంతము వ్యాప్తమైన
పుణ్య తీర్థావగాహనంబుల ఫలంబు
సద్గురు పదాబ్జ సేవాబ్ధి జలకణంబు
నందు వేయవ వంతు దావగునొ కాదొ ! 106

నిరతమును సంస్మరింపుమి గురునిమూర్తి,
సతము చేయుము గురునామ జపము భక్తి,
స్థిరమతిని బొనరింపుమి గురుని యాజ్ఞ,
గొలువఁ బోకు మన్యంబును గురుని దక్క 107

గురుని ముఖమందు వెలుగొందు పరమపురుషు
గురుకృపాకటాక్షమున భక్తుండు వడయు;
నిరతమును దలపోయుడి గురుని మూర్తి;
కులట విటునెల్ల ప్రొద్దును దలఁచు నటుల, 108

ధ్యానమూలము గురుమూర్తి యాశ్రితులకు
నర్చనా మూలమగును గుర్వంఘ్రియుగము;
మంత్రమూలము గురువాక్కు మనుజులకును,
మోక్షమూలము సద్గురు మూర్తికరుణ. 109

సొగసు మేనున్న, జక్కనౌ సుదతియున్న
నతుల ధనమున్న వాక్చమత్కృతియు నున్న
మనసు గురుపదాబ్జముల( దార్కొనదయేని
అవియు నివియును నివియు నెయ్యవియు నేల ? 110

సకల వేదవేదాంగ శాస్త్రముల( గళల
నేర్చిన, సాయిదివ్య పాదారవింద
సేవ నోచ(డేని వ్యర్థమై పోవునవియు
విధవ ముఖమున సిందూరబిందు వటుల. 111

## మంగల ఆరాత్రికము

మంగలము, సాయిప్రభునకు మంగలంబు !
మంగలము, సర్వమూర్తికి మంగలంబు !
మంగలము, భక్తవశునకు, మంగలంబు !
మంగలము, శిర్డివాసికి, మంగలంబు ! 112

మంగలంబు, శ్రీ వేంకుశ మాన్యునకును,
మంగలము శ్రియఃపతికి, శుభాంగునకును,
దైవతాలాంఛనునకు, శ్రీ దండహస్త
మండనుండైన సాయికి మంగలంబు ! 113

మంగలము, భగవాన్ సాయి ! మంగలంబు !
మంగలము, పురువిక్రమ ! మంగలంబు !
మంగలము, పుండరీకాక్ష ! మంగలంబు !
మంగలాయతన ప్రభూ ! మంగలంబు ! 114

## నైవేద్యము

విహిత శాస్త్రోక్తమైన నైవేద్యములను
నీకు నర్పింప శక్తుండనే ? మహాత్మ !
శక్తిగలిగినకొలంది నొసంగుచుంటి,
సత్కృపను దృష్టిఁగనంగదే ! సాయినాథ ! 115

శర్కరయు, నారికేలంబు, జలము, పలు వి
ధంబులైన ఫలంబులు తమ్ములమ్ము,
కలుగుకొలంది నర్పించితిఁ గరుణఁగొను, ప్రి
పూర్ణముగ నెంచి సాయీప్రభూ ! మహాత్మ ! 116

అన్నమును నాలుగువిధంబులైన రుచ్య
శాకపాకముల్ వ్యంజన సహితములుగ
సఫల సఘృతాన్నమును భుజించఁగదె సాయి !
అన్నము ప్రతిష్ఠితంబగు నన్నమునను. 117

## అధ్యాత్మ నైవేద్యము

బ్రహ్మమౌ స్రుక్కు స్రువములు, బ్రహ్మహవిసు,
బ్రహ్మమగ్ని, బ్రహ్మహుతము, బ్రహ్మ మట్టి
బ్రహ్మ కర్మసమాధిచేఁ బడయఁదగిన
ఫలము నైతము బ్రహ్మమై పఱగుచుండు, 118

నేన యన్నంబు; అన్నంబు నేన యగుదు;
ఏన్ భుజింతు నన్నం బన్న మేన్ భుజింతు,
అన్నమును భుజియించెడి యతఁడు నేన;
అన్నభోక్తను భుజియించు నతఁడు నేన. 119

# ఆత్మ నివేదనము

కేవలంబాత్మకంటె నాకేమి యితర
వస్తువులు లేవు నీకు నర్పణము సేయ;
దత్తమగు నాత్మఁగొని గురు దత్తరూప !
కేలు కేలునఁ గీలించి యేలు సాయి ! 120

అదియుఁ గుటిల, నా స్వాధీనమందు లేదు,
బలియుఁడవు నీవగుట వశపఱచుకొనియు
ప్రేమ పాశంబులఁ దీని బిగియఁగట్టి
నీదు పదములదఱి, సాయి ! నిలుపుకొనవె ! 121

నీకు నాత్మదానము సేయ నేర, నైన
మనసుచే వాక్కుచేత నర్పణము నిడితి;
దాన పరిపూర్తిఁ గావింపఁదగిన శక్తి
నాకనుగ్రహింపవె ! సాయినాథ ! దేవ ! 122

ఏఁబ్రపన్నుఁడఁ, గర్మమెయ్యెడియు లేదు
లేదు నాకెట్టి కర్మఫలోదయంబు;
లేదు గుణమును, దోషంబు లేదు నాకు,
సాయి ! నాకున్న లాభనష్టంబులింక ? 123

చేసినది, చేయుచున్నది, చేయునదియు
నేనొనర్పలేదీ లోకదృష్టిఁ జేసి;
తలఁప లోకనాటక సూత్రధారివీవ ;
నీవ చేయుదు; ఫలమును నీదె సాయి ! 124

శత్రు మిత్రు పక్షంబుల సమతమనుట,
సాయిదేవుని సతతంబు శరణుగంట,
సాయిపై దృష్టిఁ బఱపుట, సాయిఁగనుట,
శాస్త్రనియతి నీనాల్గు దాచంగఁగంటి. 125

ఎఱుఁగనయ్య ! ధర్మంబు, ప్రవృత్తి నెఱుఁగ,
నెఱుఁగనే నధర్మంబు, నివృత్తి నెఱుఁగ;
హృదయపీఠంబునందు వసించు సాయి
యెటుల నియమించు నటు లాచరించువాఁడ. 126

## కర్పూర హారతి

జయము, శిర్డీనివాస ! శ్రీసాయి ! నీకు,
జయము, భక్తమనోనాథ ! సాయి ! నీకు,
జయము, సర్వదేవాత్మక ! సాయి ! నీకు,
జయము, కర్పూరహారతి, సాయి ! నీకు. 127

## ధ్యానము

మాయాతీతుని, నిత్యు, నేకు, విమలున్ బ్రహ్మణ్యు, ధీసాక్షిని
జ్ఞేయున్ ద్వంద్వవిదూరుఁ గేవలుని, సచ్చిద్రూపు, శుద్ధాత్ము, నా
మ్నాయాతీత పథప్రవర్తి, విమలానందాను సంధాయకున్
సాయీనాథు, సమర్థసద్గురు నినున్ ధ్యానింతు నశ్రాంతమున్. 128

హృదయ కమల మధ్యంబున మెదలువాని,
నమల సిద్ధాస నాసీనుఁడైనవాని,
సచ్చిదానంద వర సహాస్రమిడువాని,
చంద్రకాంతిశోభితు, గురు సాయిఁగొలుతు. 129

చంద్రకాంత శిలాసమ చారుదేహు,
అఖిలముని జనార్చిత చరణాబ్జ యుగళు,
పాండురాంబరధరు, లఘు దండహస్తు,
సచ్చిదానంద సద్గురు సాయిఁగొలుతు. 130

విషయములఁజిక్కి నిద్రించు వివిధ జీవ
తతుల మేల్కొల్పి కరుణా భద్రములఁగూర్చె,
వేయిగతుల సద్గురుఁడు శ్రీసాయి యొకఁడె,
పెరగురువులోపఁ గలరె యీశ్వరుఁడు తక్క! 131

అఖిల జగము దైవాధీనమగుచు నలరు,
దైవము నధీనమగును మంత్రంబునకును,
మహిత సాయీ యధీన మా మంత్రమగుట
సాయి గురుదేవు సతతంబు శరణుగందు. 132

సాత్త్విక ప్రధానంబు లసంఖ్యములుగఁ
దాల్చె నవతారములను శ్రీధరుఁడు తొల్లి;
సర్వసమ్మతము సులభసాధ్యమగును
సాయినాథావతార మీ జగతియందు. 133

అనిమిషులును ఋషులు మునులు మహాబల
పూర్ణులైన మనువు పుత్రకులును
సాధుచరితులౌ ప్రజాపతుల్ వీరెల్ల
ఆదిదేవ హరి కలాంశ భవులు. 134

అఖిల దివిజులు శౌరి దివ్యాంశభవులు;
సాధుజనుల రక్షింప రాక్షసుల నడఁప,
యుగయుగంబున నృహరి యీజగతిఁబుట్టుఁ,
గేవల భగవానుఁడు 'సాయికృష్ణు' ఁ డరయ. 135

శోభితంబు నగుచు సువిభూతిగలయవి
బలము గలిగియున్న వస్తుసమితి
జగతి నెఱుఁగనగును సాయి తేజోంశ సం
భవములని జనుండు స్వాంతమందు. 136

అడవులందున భయము చొప్పడినచోట,
చెఱగులందును, గడగండ్లు దొడరు నెడల,
సాయిభగవాను నొకట సంస్మరణసేయు
నతఁడు నిజముగ నేబాధలందఁబోఁడు. 137

సగుణ నిర్గుణ బ్రహ్మము - సాయివిభుఁడు,
ఆతఁడె కైవల్య మోక్ష సుఖానుభూతుఁ,
డాతఁడె, ప్రియుండు, సుహృదుండు, నతఁడె విధిక
రుండు, నాత్మకర్హుండు, గురుఁడతండె. 138

జ్ఞానులగుచు యోగ నైపుణ్య బుద్ధులై
సకలగతుల మేల్పొసంగ, నెల్ల
భావములను గనుడి జీవేశ్వరైక్యంబు;
ఇదియె కోరఁదగిన దెల్లరకును. 139

సాయిదేవునందు సతత మైకాంతిక
భక్తిఁగనుచె నరుఁడు పడయఁదగిన
యనుప మాత్మభాగ్యమగు, దాన - నెల్లెడ
సతని దివ్యరూప మరయఁగలఁడు. 140

కనఁగ వినఁగ నూహకును బాత్రమైన దెం
దెందు నీజగంబునందుఁ గలదో,
లోన, వెలిని, నదియు, ఁదానయి వ్యాపించి,
సాయివిభుఁడు - శేషశాయి పోలుచు. 141

అరయ భగవంతుఁడును, సమస్తాంతరాత్మ,
సర్వలోకేశ్వరుండగు సాయిదేవు,
నాత్మయటులఁ బ్రేమించు భాగ్యంబుగలిగె,
నింక ఘోరసంసృతి బంధ మొందు లేదు. 142


మధురము వదనము వచనము
మధురము చరితంబు నగవు మధురముచూడ్కుల్
మధురము సంస్మరణంబులు
మధురేశుఁడు కృష్ణసాయి, మధురంబెల్లన్. 143

అఖిల భారత సాయి సంఘాధినేత
యైన నరసింహులు నమృతోక్తి ననుసరించి
మననముఁ దెనుంగు కృతిని నప్పనముని డితి
ప్రథమసర్గంబుఁ గాను సాయి! ప్రభు వరేణ్య! 144

ఓం సాయీమననము

ప్రథమ సర్గము - సమాప్తము.

శ్రీ సాయీనాథార్పణమస్తు.



శ్రీ వేంకటేశాయనమః

శ్రీ సాయినాథాయనమః

# శ్రీ సాయీమననము

## ద్వితీయ సర్గము.

---

## శ్రీ సాయీమహత్త్వము

శరణు గనుము సముదర్శను
నిరపేక్షుని మౌని శాంతు నిర్వైరుని స
ద్గురు సాయీప్రభువును; ద
ద్వార పాద పరాగమునను బావనమగుదున్. 1

నిఖిలలోక శోకహారంబు నీ యశంబు,
అతి ముదముఁ గూర్చు నీదు కథామృతంబు,
స్మిత సుధలు చిల్కు నీముఖ శీతరశ్మి,
మేలొసఁగు సాయిదేవ ! నీకేలుదమ్మి. 2

పావనంబు భూరి భవభయ హారము, గు
ణాలయంబు కలిమలాపహంబు,
నైన సాయినామ, మార్తులౌ జనులు స్మ
రించిరేని, మరి జనించఁబోరు. 3

“ఎవరు శ్రద్ధగలిగి యితర దైవంబులఁ
గొలుచుచున్న నన్ను గొలుచువార;
ఎటుల నన్ను గొలుతు రటుల వారిఁబ్రోతు”
ననిన కృష్ణసాయి మనుచు మమ్ము. 4

సంతత మెవరేమతి భగ
వంతుని శ్రీసాయినాథు భజియింతురో, స
ర్వాంతర్యామియు, నాగతి
చింతామణి పగిది నెల్ల శ్రితులన్ బ్రోచున్. 5

సాయికెనయైన దైవమెచ్చటను లేఁడు,
కనము 'బాబా'కు సమమైన గతి మఱొండు;
నిజ పదమునందు గంగ జనించెఁగాన,
పృథివి జనులకుఁ దోఁచు శ్రీవిష్ణువతఁడు. 6

కన నీశిరిడి భాగ్యమేమొ నరలోకంబందహో! లోక పా
వనులౌ సాధులు చేరి, యందుపనిషత్ప్రామాణ్య గుప్తాంచితా
ర్థనిరూఢిన్ జిదచిద్విశిష్టము, పరబ్రహ్మంబు సాయీ యభి
ఖ్యనరాకారమునన్ వెలుంగఁగని నిత్యానందమున్ బొందరే! 7

శిర్డి నికటంబునందు వసించు జనుల
భాగ్యమదియేమొ ! యెంతటి భాగ్య మహహా!!
సచ్చిదానంద మయమును, శాశ్వతంబు,
పూర్ణమగు బ్రహ్మ మిత్రమై పొలిచెనందు. 8

పరిణయములేక, సహచరి తరుణిలేక,
వేలు లక్షల బిడ్డలఁ బెంపనేర్చె;
అరయఁగాసేని లేక, గృహంబులేక,
యేలికల కేలికయ్యె సాయీప్రభుండు. 9

శిర్డి వాసుఁడయ్యు - శిర్డినుండఁగఁబోఁడు;
దేహమునను నెగడి - దేహిగాఁడు;
కానుకలనుగొనియుఁ గాసంతఁ గొనఁబోఁడు
తినఁడు - తినినయట్లు తనరు, సాయి. 10

మధురమగు సాయి! నీదు నామంబు, మధుర
మై తనర్చు నీదగురూపు, మాన్యచరిత!
నీదు నామ రూపామృతాస్వాద నిపుణు
లగు బుధులు రూపములఁదోసి సుగతిఁగందు. 11

మధువు మధురము, దధియును మధురమగును,
ద్రాక్ష మధురము, ఖండ శర్కర మధురము:
ద్వారకామాయి విభుని గీతామృతంబు,
మధుర వస్తుజాలముకంటె మధురతరము. 12

సురుచిర సాయిప్రేమ రుచిఁజూచినవారికి షడ్రసోరు సం
భరిత చతుర్విధాన్నములపై మదిపోవదు: సాయిపాదవా
రిరుహ విలీనభృంగములు హృష్టమతుల్ - "నినుగూడస్వర్గమా
నరకమ నిన్నుబాసిన దినంబులు, సాయి!" యటందు
రెల్లెడన్ 13

ప్రీతిఁ గాశిలో నరువదివేల యేండ్లు
వాసముండిననే పుణ్యఫలము గలుగు,
నాఫలముఁ బొందనేరుచు నర్ధనిమిష
కాలమేన్ సాయి ప్రేమను గాంచువాఁడు. 14

పెరటిఁ గల్పవృక్షంబయి వెలయు సాయి,
ముంగిటను వేల్పు గిడ్డియై పొలుచు సాయి,
జఱుత వ్రేలు చింతామణి యగును సాయి,
సాయి నామంబు సకలార్థ సాధకంబు. 15

పాపమడఁచు గంగ, తాపము శశి వాపు,
దైన్యమెడపుఁ గల్పతరువు, సంత
తంబు పాప తాప దైన్యంబులను బాపు
సాయిగురు కృపా రసార్ద్రదృష్టి. 16

విత్తమును గాంచనగును కుబేరుఁ గొలిచి,
ముక్తిని మహేశునర్థించి పొందనగును,
భానువేడి యారోగ్యము బడయఁ జెల్లు,
సాయి పాదాశ్రయంబున సకలమొదవు. 17

లోకసుఖము చింతామణి,
నాక సుఖం బింద్రుఁడొసఁగు నండ్రు; మునిజనా
నీకమునకు దుర్లభమగు
వైకుంఠమునేనిఁ బ్రీతి వడు గురుఁడొసఁగున్. 18

ధేనువులఁ గోట్లకొలఁదిగ దానమిడినఁ
గల్ప పర్యంతము ప్రయాగఁ గాశినున్న,
జన్మములఁ బలు దానముల్ సలుపఁగనిన,
సాయి నామ చింతన సదృశంబుగాదు. 19

భూత హృదయాంతరంబులఁ బొలుచు సాయి,
నిత్య మనురక్తి నరుఁడు ధ్యానించునేని,
దానములవేల ? వివిధ తీర్థంబులేల ?
క్రతువులవియేల ? బహు తపోవ్రతములేల ? 20

## సాయీ భక్తికి అధికారి

తొలి వేలకొలందిగ జ
న్మలఁ దపముల ధ్యానముల సమాధుల వశతన్
గలుషములఁ బాయు సత్పు
ణ్యులకే శ్రీసాయిభక్తి యొనరఁగఁ గలుగున్. 21

తపముల వ్రత దానంబుల
జపసంయమ హోమములను స్వాధ్యాయములన్
సుపథ ప్రవర్తనంబుల
ప్రపంచమున సాయికృష్ణ భక్తి యలవడున్. 22

శ్రద్ధ ధానులై సేవనాశక్తి దనరి,
పుణ్య తీర్థావగాహంబులను బఱపి,
సాధువులఁ గొల్వ నేర్చిన సజ్జనులకె
యలవడును సాయినాథ కథాభిలాష. 23

సాయి కరుణ నొసఁగె సంసార విష వృక్ష
మమృత తుల్యమౌ ఫలముల రెంటి;
సాయినాథునం దచంచల భక్తియు,
సాధుభక్త పాద సంగమంబు. 24

పేదకే లభ్యమగు దీవుగాదె సాయి!
తగరు నీదు నామమునేని దలఁచుటకును
జన్మ కర్మఫలైశ్వర్య సంపదాభి
మాన పాండిత్యములఁ దూఁగు మనుజులెందు. 25

## శ్రీ సాయీ మంత్రము

క్షమపై, మానవజన్మ కర్మఫలమున్ సాధింపఁగాఁజాలు మం
త్రము, నీజన్మజరారుజ వ్యథలఁబారన్ ద్రోలు మంత్రంబు, వే
దములన్ బేర్వడు మంత్రముల్, వివిధశాస్త్ర ప్రోక్తమౌ
మంత్ర, మా
ర్యమహామంత్రము, "సాయి" "సాయి" యను దివ్య
ద్వ్యక్షరీ మంత్రమౌ. 26

అఖిల వేదాంత వాక్య ప్రతిపాద్యమై
మన్ననల్ చిరమును గన్న మంత్ర,
మంత్రర్షి శ్రుతులందఱ నలయించి
గెలుపును జేకూర్పఁగలుగు మంత్ర,

మరియు భవాంభోధి తరణమౌ మంత్రంబు,
మోహ నిర్మూలన మూలమంత్రి,
మురు ధనైశ్వర్యంబు లొడగూర్చు మంత్రంబు,
వ్యసనంబులన్నిటిఁ బాపు మంత్రి,

మమల ధర్మార్థ కామమోక్షము లొసంగి,
జన్మసాఫల్యమును గూర్పఁజాలు మంత్రి,
మైన, శ్రీసాయి మంత్రి, మీ వనవరతము
జపము సలుపుము - రసనంబ! జపముసలుపు. 27

## శ్రీ సాయీనామము — ఔషధము

ముని మనోగతుల దీపనమిడు నౌషధం,
బజ్ఞానమును బాపు నౌషధంబు,
చందోర్కరాది శిష్య ప్రకాండంబుల
హస్తగతంబైన యౌషధంబు,
సకల జగంబుల సంజీవ నౌషధం
బఖిల బాధలఁ బాపు నౌషధంబు,
భక్త హితంకర పరమ సిద్ధౌషధం
బతి భవ భయహార ణౌషధంబు,

ఆశ్రిత జనావనంబగు నౌషధంబు,
అన్ని శ్రేయంబు లొడఁగూర్చు నౌషధంబు,
వెఱ్ఱి మనమ! యాదృతిని సేవింపఁగదవె!
యనవరతము "శ్రీసాయి దివ్యౌషధంబు". 28

సంధులన్నియు సడలి నాశమగు నెందో,
యేలిముసమొ యీ నిల్కడలేని తనువు;
కుమతి! మందులవేల? రోగములఁ బాపు
ఔషధముఁగొమ్ము - "సాయి రసాయనమ్ము". 29

అచ్చెరువుగాదె! యీమనుష్య ప్రపంచ
మమృత మావలఁద్రోసి విషమును గొనెడి;
'సాయి' 'రామ' 'కృష్ణా'ది ప్రశస్తనామ
ములను గాదని నీచవాక్కులఁ బఠించు. 30

## శ్రీ సాయీనామ జపవిశేషము

నాల్కా! రససార మెఱుఁగు కొణాచివీవు,
మధుర రసవస్తువులకుఁ బ్రేమపడు దెపుడు;
సాయి నామామృతంబు నమేయభక్తి
రసనమా! క్రోలుమీవు నిరంతరంబు. 31

"శ్రీమురారి! నారాయణ! కృష్ణ! వరద!
సాయినాథ! భక్తప్రియ! శౌరి! రామ!
హరి! ముకుంద! గోవింద!" యంచనెడు నదియె
రసన! యమృతమా, ఁగ్రోలు నిరంతరంబు. 32

"శ్రీనివాస! విశ్వేశ్వర! మానివంద్య!
సాయిదేవ! సంశ్రితపక్ష! సారసాక్ష!
ఆర్త రక్షణోపాయ!" యంచాడునదియె
నాల్క! యమృతమా, ఁగ్రోలుము నారతంబు. 33

"విశ్వవందిత! నరసింహా! వేంకటేశ!
శంఖచక్ర గదాపాణి! జలజనాభ!
శ్రీధర! యనంత! సాయీశ! మాధవ!" యను
నిదియె యమృతమాఁ గ్రోలుమీ వెపుడు నాల్క! 34

సాయిరామ! సాయీశ్వర! సాయికృష్ణ!
సాయి మారుతి! విఠ్ఠలసాయి! యనుచుఁ
బలుకఁ గలిగియు నొక్కరుఁ బలుక రెందు
నకట! జనములు దుర్వ్యసనాళిఁ జిక్కి. 35

హరిరూపుఁడైన హరునకు
హరరూపుండైన హరికి నంజలి నిడుదున్;
హర హృదయము హరి, హరుఁడే
హరి హృదయము; హరిహరుండ వగుదువు సాయీ! 36

హరిహరులు నొక్కరూపగు
నిరువురలో భేదమించుకేనియు గను దు
ర్నరుఁడా చంద్రార్కము దు
ర్భర రౌరవ నరక మందు వ్యసనములొందున్. 37

అనురాగంబును శ్రద్ధయుఁ
బెనఁగొన నేమూర్తినైన విశ్వేశ్వరుఁ గా
మనమున భయ గౌరవములఁ
గని, సేవల సలుపు మెల్లకాలము కుమతీ! 38

'ఆమురారి పురారులు ననఁగఁబఱగు
హరిహరుల భేద మిసుమంతయైన లేద'
టంచుఁ దెలిపిన సాయీశుఁ డనవరతము
ప్రేమ మన బుద్ధులెల్లఁ బ్రేరేచుగాత! 39

ఎల్ల జగదీశుఁడైన మహేశునందు
వెలయు జగదంతరాత్మయౌ విష్ణునందు
వస్తుతత్త్వభేద ప్రతిపత్తి లేద;
కాని, సాయి శంకరుఁడు నాల్కకు రుచించు. 40

వెలుపల లోపలఁ బెనఁగుచుఁ
గలకాలము భక్తజనులఁ గాఱించెడి శ
త్రులగు నహంతాదికములఁ
బొలయించును సాయివిభుఁడు మోక్షప్రదుఁడై 41

## శ్రీ సాయీ భక్తులు

సాయివిభుని హృదయ సారసంబున నిల్పు
మహిత సుకృతులైన మానవులకు
లేదు క్రోధగుణము, లేదు మాత్సర్యంబు,
లేదు లోభబుద్ధి, లేదు కుమతి. 42

సాయి నెదను నిల్పి! సాయీశు మ్రొక్కుచు,
సాయివిభుని సేవ సలుపు భక్తుఁ
డైన వానికమరు నీనాల్గు - నాయువు,
ప్రజ్ఞయును - యశంబు - బలము - నెపుడు. 43

సాయివిభు సద్గుణంబులు సాయిలీల
లనవరతమును శ్రద్ధతో నాలకించు
శ్రితుని హృదయంబునందు వసించిప్రోచు
సాయిభగవానుఁ డెక్కుడు జాగులేక. 44

సాయివిభుఁడు స్వకీయులౌ జనుల కర్ణ
బిళపథంబున హృదయాబ్జములను జొచ్చి
కల్మషంబంతయును నడుగంటఁజేయు,
జలములను శరత్కాలము సలుపునటుల. 45

అవని, విగత కల్మషచిత్తుఁడైనవాఁడు
సాయి పాదాశ్రయం బెడఁబాయఁబోఁడు;
ఎక్కుడైన మార్గాయాసమెల్లఁ బాసి
స్వనిలయముఁ జేరి సుఖియించు పథికునటుల. 46

అరయన్ సాయిపదాబ్జ భక్తికలితస్వాంతుండె ధన్యుండు, వాఁ
డరకాసేనియు లేనివాఁడయినఁ దానౌఁగాక; శోకంబులం
దరుదౌ భక్తుని ప్రేమపాశములచే నాకర్షితుండై విభుం
తరమన్ గాదని విష్ణువే నతని హృన్మధ్యంబునన్
బొల్చెసున్. 47

ఎవని హృదయంబునందు సాయీపరేశుఁ
డెల్లకాలంబులందు వసించుచుండు;
నతఁడు, భక్తిబలమున మోహంబు నెల్ల
నణచుఁ దమసంబు భాస్కరుండడచునటుల. 48

తెలియ భగవంతుఁడౌ సాయిదేవునందు
నొసగు నాంతరంగిక భక్తియోగమెల్ల
వేగముగ విరక్తినిఁ బ్రభవింపఁజేయు,
దాన, బ్రహ్మ సందర్శన జ్ఞానమొదవు. 49

"సాయినాథ చరణ సన్నిధిఁ జేరుదు
నెల్లకాల మచటనే వసింతు"
ననుచు నెవఁడు దలఁచు నాతఁడు సాయి సా
యుజ్య దివ్యపదము నొందునంత. 50

మనసుచే వాక్కుచేత కర్మములవలన
ప్రాప్తమగు మనుజుని పూర్వ పాపఫలము
సకలమును నాశమొందు నిస్సంశయముగ
సాయినాథుని నామ సంస్మరణముననె. 51

నినుఁ జింతించినవారి పాపచయమున్ నిర్మూలమున్ జేతు, స
జ్జనులై నిన్ గొలువన్ శుభప్రద మనస్సంకల్పముల్ గూర్తు, భీ
తిని, దుఃఖమ్మును, లేమిఁ బాపుచు, దయార్ద్రీభూత చిత్తుండవై
జనకోటిన్ గను నీకు సాటిగలదే? సాయీ! ప్రసన్నావనా! 52

మనసుచే వాక్కు-చేత కర్మములనెందు
సాయినాథుని నామ సంస్మరణ పఱగు
నటఁ, బవిత్ర కురుక్షేత్ర మలరుచుండుఁ,
దనరును బ్రయాగ నైమిషవనములచట. 53

జాహ్నవి యమునా సరస్వతులు, వేణి
కృష్ణయును సింధు గోదావరియును మఱియు.
వివిధ తీర్థ సంచయములు వెలయుచుండు
సాయినాథుని సత్కథల్ జరుగునెడల. 54

సాయినాథునిఁ జింతింపఁజాలకున్న
గడియ యోఁగాని తుదకొక క్షణముకాని
యదియ వ్యర్థంబు, నజ్ఞానమదియ, మహాఘ్య
మదియ, పాపంబు, ఁదీని హాని, యదియ. 55

సాయి పాదాబ్జచింతన ఁ జాయకున్న
నాని కశుభంబు లడఁగు శుభంబులొదవు;
అమరు సత్త్వశుద్ధియుఁ బరమాత్మ భక్తి,
జ్ఞాన విజ్ఞానములు పిరాగంబుఁ గలుగు. 56

సకల కాలములను సాయీశు స్మరియించు
నతని పాప సంచయంబడంచి,
మరణకాలమున విమానమునఁగొని సా
యుజ్య మొసఁగి సాయి యోముచుంచు. 57

ఏయెడ నేగతినుండిన
'సాయీ'! 'సాయీ'. యటంచు స్మరియించునరున్
జాయును బాపచయం, బన
పాయ వికుంఠంబతండు ప్రాపించుఁ దుదిన్. 58

## బాబా – అభయప్రదానము

జీవితము నేనిఁ దుదకుఁ ద్యజింతుగాని
యాశ్రయించిన నాభక్తునవలఁ ద్రోయ;
ప్రాణికోట్ల నభయ ప్రదాన మొసఁగి,
రక్షణంబుఁ గూర్పక నే నుపేక్ష సేయ. 59

నేనిచట నుండ భయమె
ద్దానను మీకేనరు ? మున్ను దబ్బర పలుకుల్
నేనాడి యెఱుఁగ, నిఁక ముం
దైన నొకప్పుడును గల్లలాడను, సుమ్మా ! 60

'నేను నీవాఁడ' నని యెప్పుడేనియున్ బ్ర
పన్నుఁడై యెట్టివాఁడు నేన్ బలికె నేని,
నఖిల భూతంబులకు నై శేమభయ మిత్తు
తలఁపుమిది సత్య; మిదియే వ్రతంబు నాకు. 61

ప్రతిన నొనర్చి వచింపుమి
క్షితిపయి నాభక్తుఁ డెప్పుడుఁ జెడఁ డంచును, దీ
క్షిత ! నేమాటిచ్చియు నా
శ్రితునకు నెందేని నెగ్గు సేయను సుమ్మా ! 62

ఏను దేహముఁ గాను నే మృతినిఁ గనను;
అఖిలమును నేన యగుదు నన్నరయు, మెప్పుడు;
నాదు భక్తుఁడే యెడ నెప్డు నన్నుఁ దలఁచు
నటకు నప్పుడే తెంచి నే నతనిఁ గాతు. 63

చారువు పాషాణంబుల
తేకునఁ గూలంగఁబడి మృతిన్‌గను మత్సే
వారతుని మరువకే పెం
పారంగను బరమపదము నందఁగఁజేతున్. 64

తనయు కరణి, నన్నుఁ దండ్రిఁగా భావించి,
యాశ్రయించెనేని నతని విడువ;
నతని సంకటముల హరియించి సంరక్ష
ణంబు నిచ్చు నిదె వ్రతంబు నాకు. 65

నను గొలుచువాని గేహం
బునఁ గూడ వగఁగట్టఁ గొఱత పొసఁగ దెప్పుడు; నా
తని నతని కుటుంబంబును
బనివడి నే వేయికండ్లఁ బరి రక్షింతున్. 66

సకల ధర్మములను జక్కఁగఁ ద్యజియించి
నన్ను శరణుగనుమి, నిన్ను నేను
సకల గతుల పాప సంచయంబులనుండి
విడఁగఁజేతు, దుఃఖపడకుమింక. 67

మరణించువేళ విషయ
స్మరణంబును మాని నన్నె స్మరియించి, కళే
బరమును విడచెడి సుజనుఁడు
పరమపదంబౌ వికుంఠ పదమును బొందున్. 68

కాన, నీవు సర్వకాలంబులం దేమి
సలుపుచున్న నాదుస్మరణఁ గనుమి;
పొసఁగ నీదుమనసు బుద్ధి నాకొసఁగి, న
న్నొందఁగలవు; లేదు, సందియంబు. 69

పఱపు నాయందు తలఁపు; నాభక్తి నెఱపు,
నన్నె యజియింపు, నాకు వందనము సలుపు.
పరమగమ్యమేననుచు నీ వెఱుఁగు, మిట్టి
యాత్మయోగముచే నన్నె యందఁగలవు. 70

నిన్ను నీపరివారము నీదు హితుల
నెల్లగతుల సంరక్షింతు నేన సతము;
అన్ని వేళలయందు నిన్నంటియున్న
నన్ను వీక్షింపఁ గలవీ ననన్యభక్తి. 71

అనయంబును నీ భువనం
బును, నాత్మేతరమునైన భువనచయంబున్,
దన పరిజనులను, బంధుల
ధనముల గేహములఁ బశు వితానములెల్లన్. 72

మఱియు నిరతంబు సర్వముఁ
బరివర్జించుచు, ననన్యభక్తిని విశ్వం
భరుఁడైన నన్నె కొలిచెడి
వరమతులను మృతినిఁ బాపి పరిరక్షింతున్ 73

# బాబా బోధ

అతులిత భక్తిగౌరవ సమగ్రతఁ జూపుచు నన్ను మీరలే
గతి నతిప్రీతిఁగాంతు, రటుఁ గల్గు చరాచర భూతకోటిసేన్
ప్రతిపదమందుఁ జూడఁ జనుఁ బామర దృష్టిని వీడి, పుత్రులా
ర! తెలియుఁడీసుదృష్టి. సుకరంబుగ నన్ను భజించు
తెన్నగున్. 74

ప్రాణి హృదయంబులన్ బొల్చి యాత్మయనఁగఁ
బరగు నీశ్వరుండైన శ్రీహరిని నేన;
అఖిల భూతజాలంబు నాయందుఁ గనుడీ,
దాన, నేనెంతయేని సంతసముఁగందు. 75

"సకల భూతములను సాయినాథుఁడు భగ
వానుఁ డీశ్వరుండు పఱగు"-ననుచు
నెఱిఁగి ప్రాణి వితతి హృదయేప్సితార్థంబు
లొసఁగి గౌరవింప, ( బొసఁగు మేలు. 76

దేహమని పల్కఁబడునది దేవళము, స
నాతనుఁడగు జీవుఁడె శివుఁడై తనర్చు;
అందు నజ్ఞాన నైర్మల్యమవలఁ ద్రోసి
పూజసలుపు 'సోఽహం' భావముననుసతము. 77

వెగటురూపుగాని సొగసురూపేన్, బురు
షుండుగాని లేక సుదతిగాని;
ఖగముగాని మృగముగాని యోచునది చై
తన్య వస్తువనుచుఁ దలఁపుమీఁరు. 78

బాహ్యదృష్టిచే మోహంబు పరిభవమొందగ,
లోన వెలుఁగొందు సత్యంబుఁ గాననగును;
కనులఁ దెఱచిచూడఁగ విప్పి కాంచు దేని
ఈశ్వరమయంబుఁగాఁ దోఁచు నీజగంబు. 79

అందమైనవస్తువు నెందు నరయు దేని.
"హృదయ రంజకమై తోఁచు నిట్టి దీని
రచనఁ జేసినవాఁ డెంత రసిక వరుఁడొ!"
యంచు నిది మదిలో విచారించికొనుము. 80

ప్రతిజీవంబునఁ జేరి, చానుపతి, సర్వవ్యాపియై, యీశుఁడై
యఖిలప్రాణి చయాంతరాత్ముఁడయి, కర్మాధ్యక్షుఁడై, లోక సం
స్థితి భూతాధి నివాసుఁడై, హృదయ సాక్షీభూతుఁడై, నిర్గుణాం
చితుఁడై, కేవలుఁడైన, దేవుఁడొకఁడౌ, శ్రీసాయి వర్ధిల్లెడిన్. 81

భూతములకెల్లఁ దగునట్లు ప్రీతిఁబఱపి
విభజనము సేసి యన్నంబుఁ బెట్టనగును;
ప్రాణికోటి నీయిష్టదైవముగఁ గనుము,
ముఖ్యముగ నరునందిట్టి బుద్ధి వలయు. 82

భూత తతి హేతువయ్యు, దా భూతకోటిఁ
తో అంటక యే చోటంబడినట్లు పఱగువాని;
నగ్ని యందున గురునందు నాత్మయందు
సకలజీవంబులందు నీశ్వరుని, గనుము! 83

తనను, భగవంతు, నఖిల భూతంబులందుఁ;
బ్రాణి సంచయమును భగవానునందుఁ,
జూడనేర్చిన యామనుజుండె జగము
లందు భాగవతోత్తముం డనఁగఁ బఱగు. 84

అఖిల భూతంబులం దంతరాత్మ నగుచు
భూతముల వసించిన నన్ను బుద్ధి నెఱిఁగి,
చెలిమిఁ బ్రేముల నెఱపి, వీక్షించి, గౌర
వించి, కోర్కెలర్పించి, యజించ నగుచు. 85

ప్రాణి హృద్గుహన్ డాగిన పరుని నెఱుఁగు
ప్రాజ్ఞమతమిది:- బుధులెదుర్పడెడు నెడల
ముందుఁ జని సాగిలంబడి మ్రొక్కుచుండ్రు;-
దేహమునికి వర్తించవీ తెన్ను - సుహృద! 86

ప్రాణులకు మ్రొక్కులిడి స
న్మానింపుము, సర్వగతుల మానసమున, సా
యీనాథుఁడు భగవానుఁడు
ప్రాణుల యాత్మస్వరూపుఁడని యెడి బుద్ధిన్. 87

నేను నీవ; భిన్నుఁడవెందు నీవు కావు;
నీవ నేనౌదుఁ - గనుమిది - దేవదేవ!
ఇట్టి మన యిర్వురను రనంతేనిఁగాని
భేదమును గననేరరు వేదవిదులు. 88

పఱగ నితరుల కంటె పాపులనుగాని,
యద్దమందైనఁగాని, తన్నరసి నరుఁడు
ద్వివిధ రూపంబులుగఁ దన్నుఁ దెలిసికొనెశి,
నవియు నీకును నాకగు నంతరంబు. 89

అరయ వసుదేవ శబ్దితంబౌ విశుద్ధ
సత్త్వమునఁ బరాత్పరుఁడు గోచరమునొందు,
దాన మనసుచేఁ గాంతు సత్త్వంబు నంద,
పరుని భగవంతుండైన శ్రీ వాసుదేవు. 90

జయము, సాయి! జగన్నాథ! జయము జయము!
జయము, పాపవినాశన! జయము జయము!
జయము, సాధుజనావన! జయము జయము!
జయము, సర్వఫలప్రద! జయము జయము! 91

సాయినాథునకును సాటియౌ రక్షకుఁ -
గనఁగ లేదు మున్ను వినఁగ లేదు;
మఱియు సాయివిభుఁడు మాంసమేదోఽస్థి సం
భూతుఁడైన మనుజమూర్తిగాఁడు. 92

# శ్రీ సాయీ కృపా విశేషము

ఆశ్రయించువారి యాందున నెవరైను
సాయినాథు భక్తి శరణంగ నెడి
సజ్జనులకు మోక్ష సామ్రాజ్య మటుచేత
నమర, నితర విభూతులనగ నెంత ? 93

"బూటి గోపాలరావు"ను బ్రోచె నెవండు ?
ఉరగ దష్టుండౌ 'మిరకరు' నోమె నెవండు ?
భక్తబృందంబులకు నెల్లఁ బ్రాపెవండు ?
అట్టి సాయి, నేఁడును గల, డరుగఁ డెందు. 94

అడలి సంసృతాంబుధి నెట్లు గడతుననుచు,
పరమపదలబ్ధి యేగతిఁ బడయుదనుచు,
వ్యాకులత నొందలనమేని నీకుఁ దగదు;
సకల శుభముల నిడు నీకు, సాయివిభుఁడు. 95

శరణన్న మాత్ర వాత్సల్యంబుఁ బఱపును,
తలఁచిన నభయ ప్రదాన మొసఁగు,
నార్తుఁడననియన్న నార్తి హరించును,
'తన'_'పెర'-యనక యౌదార్యమూను,
పాపంబులఁ దలంచి కోపంబుఁగనక యఘ
ఘంబుల నిర్మూలనంబు సేయు,
బ్రహ్మాదులకు నేనిఁ బడయ దుర్లభమగు
శ్రేయపదంబు సంసిద్ధి గూర్చు,

సాయి హారి:- కాన, నాశ్రయణీయుఁడతఁడె;
కలరు 'చందోర్కరు'ను 'మిరికరు'ను 'నాచ్ని'
'నార్కె' సర్వము నూల్క'ర్ణ నాగ సాఠె
లాఱుగురు, నిందుఁగలుగు సత్యంబుఁదెలుప. 96

జయమగును నీకు, విజయము
జయమిదె సిత జలజనేత్ర! సజ్జనమిత్ర!
జయమిదియె విశ్వమంగళ!
జయమిదియే సాయి! సాధు సన్నుతలీలా! 97

సాయినాథుండు నాప్రియ జననిసుమ్మ!
సాయిసద్గురుఁడే నాదు జనకుఁడగును;
సాయి పదభక్తిరతులె నాస్వజనచయము,
సాయి విలసిత భువనముల్ స్వీయ గృహము. 98

సత్యవచుఁడవు, హితుఁడవు, సాధు బంధు
వైన నినువీడి మనుజుఁడే యన్యుఁజేరు ?
సకలమున్ నిన్నుఁగూడ నొసఁగవె? నీకుఁ
దఱుగుఁ బెఱుగులున్నవె? సాయి! గురువరేణ్య! 99

వారిజంబుల నలరించు భాస్కరుండు,
కలువలకు మోదమిడుఁ దారకావిభుండు,
కోరకయె నీరు వర్షించు వారిధరుఁడు
సహజము పరహితకృతి సల్పు సాధుజనుఁడు. 100

మహనీయ గుణగణాఢ్యులై
మహదర్థముఁ గూర్పఁగాఁ సమర్థులుసుమ్మా!
మహి, నెవరో గ్గురు బాడబ
మహానుని భరియింప జలధి తక్కఁగ? సాయీ! 101

పరమపురుష సాయి చరణముల్ సేరియు
నితర వేల్పులను భజింపనేల?
జాహ్నవీతటంబుఁ జక్కఁ జేరి బుధుండు
కూపములకు బావి నెమకునేమి? 102

## శ్రీ సాయీప్రభువే శరణ్యుఁడు

సారి భయమునుండి ద్రిపఁజాలిన మేటి
యున్యుఁ డెవఁడు లేఁడటంచు నెఱిఁగి,
యాశ్రయంబుకొఱకు నాతుర పడువాఁడు
సాయిప్రభువునొకనె శరణుగనును. 103

వ్యసనమడఁచి శ్రేయ మొసఁగఁ గంజాక్షుఁడౌ
సాయికంటె వేరు శరణ మెఱుఁగ;
ధర్మమెఱిఁగి, యితర తలఁపులుడిగి, హృదిన్
సాయినిలిపి భజన సలుపుమీవు. 104

ఆర్తులును, పతితులు, శిథిలాత్ము, లమిత
భీతులును, మహావ్యాధి సంపీడితులును,
సాయినాథుని నామ సంస్మరణమాత్ర
వ్యసనములఁ బాసి సౌఖ్యముల్ పడయుచుందురు. 105

ఆర్తులైన జనుల యార్తిని హరియించి
భీరులైనవారి భీతిఁ బాపి,
కల్మషులగు రిపుల కాలదండంబైన,
సాయివిభున కెప్పుడుఁ జేయిమోడ్తు. 106

వారిజ సంకాశుని, కు
ష్మీరమణీ కాంబరుని. వినిర్మలు, శ్రిత మం
దారద్రుము, నచ్యుతు, సా
యీరాముని గొలువువార లెఱుఁగరు
భయముల్. 107

ఆతఁడె పోప్రభుండు భయమందనివాఁడు శ్రితాళి
కెల్లఁ జే
యూఁత నొసంగు వాఁడు భయమొందఁగ నీయని
వాఁడు నయ్యెనే
నాతఁడొకండె; పెక్కురయినంతఁ బరస్పర భీతిగాదె!
యా
త్మేతర మెట్టిదేని నతఁడొంచఁడు మిన్నగ సాయి
సత్ప్రభూ! 108

సాయికృష్ణ! నీవు సత్కృపాళుఁడవు,
దిక్కులేని వారిదిక్కునీవ,
వ్యసనములను దోఁగు వారికెల్లరకును
ప్రాపునీవ కావె? పరమపురుష! 109

స్వల్పబుద్ధులైన వారలెంచుచుంద్రు
స్వజనమనియు, మఱియుఁ బరజనమని;
సాధులా నుదార చరితులీయఖిల జ
గంబునెంత్రు తమ కుటుంబమనుచు. 110

ఉపకృతిని సల్పువాని యందొనర సాధు
తనము జూపెడి యాతని గుణమదేమి ?
అపకృతిని సల్పునాతని యందుఁబఱపు
సాధు సాధుభావమె బుధసమ్మతంబు. 111

అన్యకష్టంబుచే గష్టమందుచుంద్రు
జగతి సాధారణంబుగ సాధుజనము;
అదియపో సర్వ భూతాంత రాత్మ యైన
మాధవాంఘ్రి సరోరుహా రాధనంబు. 112

భక్త సులభుఁడగుచు భగవానుఁడౌ సాయి
వెంటనుండు నెల్లవేళలందు;
భక్తజనులకెప్పుడుఁ బరిచర్యలొనరించు
నతఁడు ప్రీతినొంద నఖిల మొదవు 113

సాయినాథుపాద సంసేవనము ముండ్లు
నెగుడు ఒగుడులేక నెగడుబాటు;
కనులు రెండుమూసికొనుచుఁ బర్వెత్తిన
జనుడు కూలఁ బోఁడు-జాఱిపడఁడు. 114

సాయినాథ పరాయణుల్ సచ్చరిత్రు
లైన సాధువులరిగిన యట్టిబాట
భయముందోపంగనీక శుభంబు లొసంగు;
జగతి యందెల్లనిదె ప్రశస్తంబు సుమ్మి. 115

## నమస్కృతి

ఎల్లవనితలం దల్లులంచెంచువాని,
నఖిల జనముల బంధులంచరయువానిం,
గాంచనము మంటి సమముగంగాంచువాని,
సాయినాథునింగొలుతు నంజలిఘటించి. 116

ప్రణమతులివియె జగద్గురు !
ప్రణమతులివియే శివా ! శివంకర ! యోగీం
ద్రనికాయ సార్వభౌమా !
ప్రణతులు గురులోక గురువరా ! సాయీశా ! 117

సాయి పదపద్మములకు నంజలి ఘటింతు
సాయినాథున కెపుడు పూజలను జేతు;
సాయినిర్మల శుభనామ జపమొనర్తు
సాయిదేవ తత్త్వంబు నే సంస్మరింతు. 118

శిర్డియందునం దనువు త్యజించి మించె,
భక్తజనులకు దీవనల్ పలుపనేర్చె
సచ్చిదానంద రూపుండౌ సాయినాథుం;
డట్టిగురుదేవు, వేమారులభినుతింతు. 119

ఎవఁడు మృత్యుంజయుండౌ మహేశ్వరుండు,
సమిత శుభదాయకుండు నారాయణుండు,
నఖిల కర్తయజుండు, త్రిమూర్త్యాత్ముఁ డెవఁడు,
అట్టిసాయినాథునకు నే నంజలింతును. 120

ఆపదలను సతము హరియించువాఁడును,
సకల సంపదల నొసంగు వాఁడు,
విశ్వమోహనుఁడయి వెలయు సాయిప్రభు,
మ్రొక్కువాఁడ మఱియు, మ్రొక్కువాఁడ. 121

గురువే బ్రహ్మయు విష్ణువు,
గురువే విశ్వేశ్వరుండు; గురువే యిల గో
చరమైన పరబ్రహ్మము
గురువు సకలమట్టి సాయిగురువు భజింతున్. 122

గురువను తండ్రి, గురువు కూరిమితల్లి
గురువు లోకమందుఁ బరమశివుఁడు;
హరుఁడు కుపితుఁడైన గురువు సంరక్షించు
గురుఁడు కోపపడినఁ దిక్కులేదు. 123

ఘనమోహ తిమిరమునఁ జీ
కుని వలెఁ గనలేక మిగులఁగుందు శ్రితునిపై
కనికరము పూని, జ్ఞానాం
జనమున, గను తెఱపి గూర్చు సాయినిఁ గొలుతున్. 124

అవిరళమగు వృత్త్యాకృతి నమరునీచ
రాచరంబగు విశ్వంబు నావరించి,
స్వీయమహా దివ్యపదము (జూపింపఁజాలు
గురువు సాయిదేవునకు, మ్రొక్కులు ఘటింతు 125

సతము శ్రుతి శిరోరత్న సంచయము లెవని
పాద వారిజంబులకు నివాళు లొసంగు;
బహువిధోపనిషత్కంజ భానుఁడెవఁడు !
అట్టి సద్గురు సాయికే నంజలిడుదు. 126

ఎవని సంస్మరించిన మాత్రనే తనంత
జ్ఞాన ముదయించుచుండును మానవులకు;
సకల సత్త్వ సంపత్తియే సాధువరుఁడు,
అట్టి సద్గురు సాయీశు నభినుతింతు. 127

శాంతమును స్థిరంబుఁ జైతన్యవస్తువై
మోహముడిగి, పాపము క్షమగుచు,
విశ్వమయము, నాదబిందు కళాతీత
మైన గురుని సాయి నభినుతింతు. 128

జ్ఞానశక్తులకును సర్వాధికారియై
తత్త్వమాల నెడఁద దనరుచుండ,
సక్తిఁ జేరుమాత్ర భుక్తిముక్తు లొసంగు
సద్గురుఁడగు సాయి సన్నుతింతు. 129

పలువిధంబులైన భవములనుండి సం
ప్రాప్తములగు కర్మ బంధములను
స్వాత్మరూపమైన జ్ఞానంబుచేఁ బాపు
సద్గురుఁడగు సాయి శరణు గందు. 130

నాకు నాథుఁడు-శ్రీ జగన్నాథుఁడగుచు
మద్గురుండును నిఖిల జగద్గురుఁడయి
అస్మదాత్మయు సర్వభూతాత్మయగుచు
వరలు శ్రీసాయివిభునకేఁ బ్రణతులిడుదు. 131

## సమాశ్రయము

ధర సంసార మహాంబుధిన్ బతితులై ద్వంద్వానిలోద్ధూతులై
తరుణీ బంధు సుతాది రక్షణ బృహద్భారంబునన్ డస్సి య
స్థిరమౌ నింద్రియ భోగతోయముల నార్తిన్ మున్గి, యే తారకం
బెఱుంగన్ నేరని వారికిన్ గలదు "సాయీ పోత" మాధారమై. 132

శంఖ చక్ర గదాఽభయ శస్త్ర హస్త!
మాధవాచ్యుత! ద్వారకామాయి నిలయ!
సారసాయతలోచన! సాయినాథ!
శరణుఁజొచ్చితి నాకు రక్షణము నిడవె! 133

అనుభావ్యం బగు యాతనాభయమదేలా? దుర్మతీ! నీభరం
బును సాయీప్రభుపూన; ( బాపరిపులేవున్ బాయఁగాఁ బోరె? చ
య్యన తేలెమ్మ, - భజింపు భక్తి సులభుండౌ సాయినిన్; లోకర
క్షణ దీక్షాపరుఁడాతఁ, డొక్క శ్రితు - నిన్ - గాపాడ వెన్కాడునే? 134

అన్నవస్త్రాదికములకై వ్యర్థముగను
జనము లక్కట! వ్యసనంబు ననుభవింతురు,
సకల భువనములను సాకు సాయివిభుఁడు
స్వీయ భక్తజనుల నుపేక్షించునేమి? 135

త్రిజగన్నాథుఁడు, పూరుషోత్తముఁడు హృత్సేవ్యుండు సర్వార్థ దుం
డజుఁడౌ సాయివిభుండు గల్గఁగనకే, స్వల్పార్థమాసించి. యొ
క్కజడున్, స్వీయ పదాభిమాని, దురహంకారున్ బవల్ రేలు, నెం
టఁజరింపన్ దలపోయు మాదృశులు కట్టా! యెట్టి మూఢాత్ములో! 136

తలఁప నరులయందు ధర్మార్థకామార్థు
లైనవారు పశు సమానులందురు;
పఱగ ముక్తిగోరు ప్రాణియె యుత్తమం
బగుటఁ గుమతి! మోక్షమాశ్రయింపు. 137

ఎచట యోగేశ్వరుండు సాయీశుఁడుండు
నెచట సాయీశ్రితుల్ భక్తులెసఁగుచుండు,
అచట, శ్రీయును భూతి, జయంబు నీతి
నిలచియుండు నెల్లపుడిది నిజము! నిజము! 138

ఏ యనఘుని స్మరియింప, న
మేయ శుభోత్కరము లొదవు మేదినినా, నా
రాయణ పరావతారున్
సాయీగురుదేవు సతము శరణము సేతున్. 139

అమితంబయ్యెను దైన్యహైన్యములు సేవాసక్తిమై, దైవయో
గమునన్ జొప్పడు పాపతాపములచేఁ గాయంబు వేసారె; లో
భమొగిన్ గ్రమ్మగ శోక మోహముల క్షోభంబొందె
నీనాదు డెం
దము, కావన్ గృపఁజూచి సాయి! బుధమాన్యా! నన్ను
రక్షింపవే! 140

అంచిత కీటకంబుల మృగాదులఁ బక్షుల, నాగయక్ష రా
త్రించరులన్ మనుష్యులఁ బొరింబొరి నేగతి నెందునెందు జ
న్మించిన, నీదు దివ్యపద నీరజ మందనపాయమైన ని
శ్చంచల భక్తి నీయఁగదె! సత్కరుణామతి! సాయి
మారుతీ! 141

నేనెన్ని వేల కోలఁదుల
యోనుల నెందెందుఁ బుట్టుచుందునొ; యందం
దీనాకు నీ పదాబ్జ
ధ్యాన సునిశ్చలతఁగూర్పు మనిశము, సాయీ! 142

పొఁదలనొగ్గి మొక్కెడి రహస్యముగాఁ జెయిఁజాచి వేసినా
పై దయ నూనిలేదనక పాలనసేయవె! నాదుకోర్కె; నీ
పాద సరోజముల్ భవభవంబున నేమఱుపాటులేక య
త్యాదృతిఁగొల్చు భాగ్యమిడుమయ్య! పరాత్పర! సాయి
శంకరా! 143

జ్ఞానవిహీనులు విషయే
చ్ఛానిరతినిఁ జెడని ప్రీతిసలుపు విధమునన్
నీనామ స్మరణను నా
మానసమున ప్రీతిఁగూర్పుమా - సాయివిభూ! 144

మానమనముల నీకిడినన్
గామించియుఁ బొందఁబోము కామఫలంబున్
వేమరు వేఁగిన విత్తులు
భూమిని మొలకెత్తఁజేయఁ బొసఁగునె? సాయీ! 145

తల సాయీపదధూళి ధూసరితమై ధన్యత్వమేపారఁ, గ
న్నులు సాయీప్రభు దివ్యదర్శనముఁ గాంచన్ మోహంబుఁ
బోఁదోలె యు, బు
ద్ధి లసత్సాయి పరేశు చింతనము శుద్ధిం గాంచ, నీ జిహ్వ య
గ్గలి సాయీస్తుతిచే సుధారసము వర్షింపన్, ప్రశంసా
ర్హ మౌటల్ 146

"సరళులు తుల్యదర్శనులు సాయిశ్రితుల్, భగవత్ప్ర
పన్ను లౌ,
సురలును వారి సత్కథల సొంపుగఁ గీర్తన సేయుచుంద్రు; శ్రీ
హరియు గదాధరుండయి యహర్నిశ లండగ నిల్చు, వారి నె
త్తుటి దఱియంగఁ బోకు"ఁడని ధర్ముఁడు పల్కెడి బంట్లతో
ప్రభూ! 147

## నమోవాకములు

ప్రణవ తత్త్వణవార్థ విభాసితుఁడవు,
నిర్మల జ్ఞానమూర్తివై నెగడుదీవు;
ప్రథిత శాంతుఁడవును, మూలరహితుఁడవగు
సాయినాథ! నీకిదె నమస్కారశతము. 148

సోముఁడవు పితామహుఁడవు, ప్రపితామహుండవు,
వాయువు యముండవు వరుణుఁడవు వహ్నివీవ,
మ్రొక్కువాఁడ. వేయారులు మ్రొక్కువాఁడ,
మ్రొక్కుదును సాయి! మఱిమఱి మ్రొక్కువాఁడ. 149

ముందు వెనుకను సర్వత్రి వందనంబు
లాచరింతు ననంత వీర్యంబు, నమిత
విక్రమముఁగల్గి యెల్ల వ్యాపించియుంట
సకలమును నీవ; సద్భావ! సాయిదేవ! 150

బ్రహ్మవును సర్వభూతాధి వాసుఁడవును
శాంతుఁడవు, నధికుఁడవు, విశ్వంభరుఁడవు;
వాసుదేవుఁడవును భగవానుఁడీవ;
సాయినాథ! పల్మరు నీకుఁ జేయిమోడ్తు. 151

ఏవిభు కీర్తనార్చనము లెవ్వని సంస్మరణంబు వందనం
బేవిభురూప వీక్షణము లేని కథాశ్రవణంబుసేయ దో
షావళిఁబాసి లోకము సుఖాంచితవృత్తిఁ జెలంగునందు రే
నావిభు భద్రకీర్తియుతు నచ్యుతు సాయిని వ్రాలి
మ్రొక్కెదన్. 152

గుణవృత్తులఁడఁచు వానిని
ననుపమ ధనయుతుని, శాంతు, నాత్మారాముం
డును కైవల్యాధిపుఁడయి
వినుతిన్ గను సాయివిభుని వేమరుఁగొలుతున్. 153

ఏపుణ్య లేశమో యిది
పాపరతుండైన వీనిపై సత్కరుణన్
జూపితి, నీసేవకుఁడన్
బ్రాపిడవే! భక్తహృదయవాసా! సాయీ! 154

అఖిల భారత సాయి సంఘాధినేత
యైన నరసింహు నమృతోక్తి ననుసరించి
తెనుఁగునన్ సాయిమనన ద్వితీయసర్గ
మప్పనము సేసితిని కొనుమయ్య! సాయి! 155

శ్రీ సాయీమననము

ద్వితీయ సర్గము - సమాప్తము.

శ్రీ సాయీనాథార్పణమస్తు.

శ్రీ వేంకటేశాయనమః

శ్రీ సాయినాథాయనమః

# శ్రీ సాయీమననము

## తృతీయ సర్గము.

---

### ప్రణతి

ప్రణతులిడుదు నిర్గుణునకుఁ,
ప్రణామములు సగుణాత్మునకును, బహురూపునకున్
ప్రణతులిడు దరూపునకును,
ప్రణతులు వివిధైక చిత్ర పరరూపునకున్. 1

వందనము లోకవిభునకు,
వందనములు సాధుభక్త వాత్సల్యునకున్,
వందనము జ్ఞానమూర్తికి,
వందనములు సాయినాథ భద్రాత్మునకున్. 2

మూఢులకు దూరగతుఁడట్లు పొలుచువాని,
హృదయ పద్మాసనస్థుఁడై పొదలువాని,
నేప్రమాణ మాసింపకే యొసఁగువాని,
జ్ఞాన సాక్షియౌ సాయిని సతముఁ గొలుతు. 3

పరమ కళ్యాణమూర్తికిఁ గరము మోడ్తు,
విశ్వమంగళునకు భక్తి వినతి సేతు,
సత్య ధర్మప్రభువున కంజలి ఘటింతు,
సాయి కృష్ణునకిదె, నమస్కారమిడుదు. 4

సతత మెడఁబాటులేని నీచరణజలజ
సేవనాసక్తిఁ గల్పించి ప్రోవఁగదవె!
చేరితిఁ బ్రపన్ను నన్ను శాసింపుమీవ;
పరమ యోగీశ! సాయీశ! వందనంబు. 5

అప్రమేయ! దామోదర! హరి! ముకుంద!
అచ్యుతాఽనంత! సర్వేశ! శ్యామలాంగ!
నందనందన! గోవింద! నాగశయన!
వాసుదేవ! సాయీప్రభు! వాదనంబు. 6

అవ్యయ! మహేశ్వరా! శౌరి! యజ్ఞ! వరద!
కృష్ణ! దీనావనా! హృషీకేశ! విష్ణు!
బృందవందిత! గోవింద! సుందరాంగ!
వాసుదేవ! సాయీప్రభు! వందనంబు. 7

యోగివి, యనంతమూర్తి, వచ్యుతుఁడవీవ,
పరమ యోగేశ్వరుఁడవును బ్రహ్మవీవ,
నతిశతంబులఁ గొను కరుణాస్వభావ!
శరణుఁజొచ్చితిఁ బ్రోవవే సాయిదేవ! 8

పరమకళ్యాణ! నీకివే, వందనములు,
విశ్వభావన! నీకివే వినతిశతము,
శీర్డినిలయ! నీకివియె జేజేలు వేలు,
శాంత! సాయీశ్వరా! నమస్కారమయ్య! 9

వాసుదేవ! వరద! ప్రణతార్తినాశన!
శంకర! పరమాత్మ! చక్రిహస్త!
దేవదేవ! శౌరి! గోవింద! సాయీశ!
వందనములు, నీకు వందనములు. 10

అఖిలలోక శరణ్యుఁడు నార్తిహరుఁడు
సాధువరుఁడు మహాత్ముఁడౌ సాయినాథు
మ్రొక్కు బుధవరేణ్యుల కేను మ్రొక్కువాఁడ,
మ్రొక్కువాఁడను, నిత్యంబు మ్రొక్కువాఁడ. 11

పెక్కు మంత్రతంత్రములకై వెదక నేల
సాయిపాదాబ్జ భక్తి ప్రసంగు నేని
తలఁపు, ఓమ్ నమ స్సాయినాథాయ" యను నెడి
మంత్ర-మఖిలార్థ సాధక తంత్రమగును. 12

సతమున్ వర్తిలునాడు నాల్కపయి మోక్షంబిచ్చు నీనామ, మీ
శ్రితు మేనన్ బ్రసరించు నీదు కరుణాదృష్టుల్ యథేచ్ఛన్, సదా
దృతి నాడెందమునన్ వెలింగెడిని పీ దివ్యత్స్వరూపంబు, సం
తత మీ నా తలనిల్చు నీపదము దత్తా! సాయినాథప్రభూ! 13

నిజబలము పేర్మి హృదిఁ జొచ్చి నిదురనొందు
వాక్కులను మేలుకొలిపితి ప్రాణమొసఁగి;
జ్ఞానకర్మేంద్రియోజ్జీవనంబు నిడితి;
పరమపురుష! సాయీప్రభూ! వందనంబు. 14

ఆకసమునుండి గురియు తోయంబులెల్ల
వారిరాశి నంత్యమునందుఁ జేరునటులఁ;
దక్కు దేవతలకు నిడు మ్రొక్కులెల్ల
సాయినాథునిఁ జేరు నిశ్శంసయముగ. 15

## శరణాగతి

సాయిగురు! జనరంజన! సాయినాథ!
సాయిప్రభు! సకలాశ్రయ! సాయినాథ!
సాయి! సద్గతిదాయక! సాయినాథ!
సాయి! రక్షణంబిడు మావ, సాయినాథ! 16

సాయిపదములు మనసుచే సంస్మరింతు,
సాయిపదములు వాక్కుచే సన్నుతింతు,
సాయిపదము లౌఁదలనిల్పి కేలుమోడ్తు,
సాయి పదయుగంబును సమాశ్రయముగందు. 17

సాయినాథుఁడు తల్లి, శ్రీసాయితండ్రి,
సాయినాథుఁడు స్వామి, శ్రీసాయిసఖుఁడు,
సాయినాథుని కరుణయే సర్వధనము;
ఇతరమెఱుఁగ నెఱుఁగఁజాల, నెఱుఁగజాల. 18

ఆశ్రితారి భీముండు, ప్రేమాబ్ధి రాముఁ
డంబుజాక్షుండు, పూర్వపుణ్యైకలబ్ధుఁ,
డఖిల విజయప్రదుండు, దయాంబురాశి
సాయినాథుఁ; డాగురుదేవు శరణుఁగందు. 19

సాశ్రితుల తల్లి; తండ్రియగా సాయినాథు;
సకలకాంక్షావిహీనుఁడౌ సాయినాథు;
సంసరణ వార్ధి పోతమౌ సాయినాథు;
సాధుగురు; సాయిచంద్రునే; శరణుగందు. 20

పొసఁగ నఖిలభావముల నాపరాత్పరు
సాయినాథునొకని శరణుగనుమి;
శాశ్వతంబుఁ బరమ శాంతిపదంబుఁ గాం
చంగఁగలవు తత్ప్రసాద గరిమ. 21

అఖిల ధర్మంబులను బరిత్యజన చేసి,
సాయి ప్రభువన్యునొకనినే శరణుఁగనుమి;
సాయి సద్గురూత్తముఁడె నిన్ సకల పాప
ముక్తునొనరించు దుఃఖంబుఁ బొందనేల? 22

ధనముల్ గుఱ్ఱము లేన్గులేటికి? సమస్తంబైన రాజ్యంబులే
పని? దారాసుత మిత్ర గేహ పశు సంపత్సంచయంబేల? యో
మనమా! యేక్షణమో నశించునివి; సంబంధంబుఁ బోఁ
ద్రోసి, స
జ్జన బోధన్ విని, స్వాత్మసిద్ధికయి శ్రీసాయీశు సేవిం
పుమా! 23

## కర్మఫలము — అనుల్లంఘనీయము

కోరుకొను వస్తువది మెల్ల దూరమగును,
దలఁచఁబోని యర్థంబది దాఁపుఁజేరుఁ,
దాఱుమాఱుసేయు విధి విధానమెఱిఁగి,
సాధుజనులు సాయీప్రభు శరణుగంద్రు. 24

ధరణిఁ దప్పక, విధిరీతి జరుగనున్న
పనుల, మాఱుసేత కేదే నుపాయమున్న,
నడవులంబడి యిడుముల బడెడి వారె
రామచంద్ర నల యుధిష్ఠిర ప్రముఖులు ? 25

సౌఖ్య దుఃఖము లితరు లొసంగఁబోరు,
విధి యొసఁగునివి యనుటయు వెఱ్ఱితనము;
తానె కర్తనంట వృథాభిమానమగు; స్వ
కర్మపాశ బద్ధంబయి కదలు జీవి. 26

యముని తనయుఁడు ధర్మరాజంతవాఁడు,
గదను ధరియించి భీముఁడు, గాండీవంబుఁ
గరమునఁ బూని నరుఁడు, నిండఱకు నాప్తుఁ
డగుచు శ్రీకృష్ణుఁడున్నెడ దిగులులేదె? 27

## శరణాగతి — ఆవశ్యకత

కనుచుండన్ జను నాయు, వొక్కదినమేగన్ నాశనం బొందు య
వ్వనమున్, జన్మదినంబు రాదు, జగమున్ భక్షించుఁ గాలుండు, నీ
ధనముల్ బుద్బుద సన్నిభంబులు, తటిత్ప్రాయంబు జీవంబు, కా
వున, నిన్నే శరణంటి, నీయుమభయంబున్ నేడ, సాయీ ప్రభూ! 28

ప్రబల కాయమున్ గ్రసియించు వ్యాధులెల్ల,
మనసును దహించుఁ గామాదు లనుదినంబు,
మృత్యువు దినంబులెడపి నటించుఁ, గాన,
శరణమిపుడు నాకగు మీవ, సాయిదేవ! 29

అనుదినము మార్పుఁగనెడి కాయము నశించుఁ,
గోరికలఁ జిక్కి చిత్తంబు కుందు సతము,
భోగలాలస యగు నెప్డు బుద్ధి, కాన,
శరణమిపుడ నాకగు మీవ, సాయిదేవ! 30

చిల్లికుండ నీరటు లాయువెల్ల చెడెడిఁ
బఱచు మెఱుపటు చపల యవ్వన ధనంబు,
దఱిసె సింగము వడిని వార్ధకత, కాన,
శరణమిపుడు నాకగు మీవ, సాయిదేవ! 31

సాధుసేవ నీభక్తికి సాధనంబు,
చదువు పొగరునఁ గురుఁడదా సాధుసక్తి;
అదియె, యెడమైన జ్ఞాన మెట్లమరుఁ? గాన,
శరణమిపుడ నాకగు మీవ, సాయిదేవ! 32

భూతముల యెడ సమదృష్టి పొసఁగదయ్యె,
భేద బుద్ధియ నాలోనఁ బాదుకొనియె;
సమత లేకున్న నెటు గల్గు శాంతి? - కాన,
శరణమిపుడ నాకగు మీవ, - సాయిదేవ! 33

వెలి విషయసక్తి నింద్రియంబులు చలించు,
లోని చూపులే దింద్రియాధీన మతికి,
నిన్నువిడిన సౌఖ్యంబది యున్నె? కాన,
శరణమిపుడ నాకగు మీవ, - సాయిదేవ! 34

జ్ఞాన సంసిద్ధికై గురు చరణసేవ
నియమవిధిఁ బొనరింపఁగ నేరనైతి;
తత్ప్రసాదాప్తికదియ సాధనము; గాన,
శరణమిపుడ నాకగు మీవ, సాయిదేవ! 35

దివ్య షిరిడివాస! యార్తి ప్రనాశ!
ద్వారకామాయి భవన విహార! సాయి!
నీపదాబ్జముల్ తక్క యేప్రాపులేదుంగ,
కానఁ గరుణించి యిడుమి సద్గతిని దేవ! 36

కన, వైరాగ్య వివేకశీలములు నాకాలేవు; లేదయ్యె సా
ధన షట్కంబు ముముక్షు సంపద; విశుద్ధ జ్ఞానమేరీతిఁ గ
ల్గును?-సంసార మహాబ్ధి తారకము నాకున్ జూపి, శ్రౌతి
ప్రబో
ధ నిదానంబగు బుద్ధినిమ్ము; కరుణాంతస్సార! సాయీ
శ్వరా! 37

సాదరమున, నచ్యుతా! రామ! శ్రీకృష్ణ!
సాయి! యనెడి నామ సంస్మరణమె;
ఔషధంబు:- దీన నడఁగు రోగములెల్ల
నేన పలుకుచుంటి;- నిజము, నిజము. 38

తొమ్మిది రంధ్రమ్ముల దే
హమ్మిది, రోగములఁ జెడిన, నౌషధ, "ముధి-తీ
ర్థమ్ములె";- యనుభవ వైద్యం
డిమ్మహి సాయీశుఁడౌ మహేశ్వరుఁడొకఁడే. 39

సాధు ధర్మశీలుఁడు సత్యసంధుఁడైన
సాయినాథుఁడు శ్రీ శేషశాయియేని,
సాటిలేని సామర్థ్యమెసంగు నేని,
జాడ్యములఁ బాపుమీ-"యుధి!" సత్వరముగ. 40

నీదు పాదాశ్రయముఁ గననేరకున్న
వారి కాపదల్ గూర్పఁగ వలఁతివీవ;
ప్రాణికోటి కాపదలనుఁ బాపఁజేయఁ
జాలు మేటి వీవొకఁడవ, సాయిదేవ! 41

సాయినాథ! జగద్గురూ! శాంతరూప!
నాపదలు గల్గు గాఁవుత నప్పుడపుడు;
దాన; మా కపున ర్భవ దర్శనంబు
నొభవద్దర్శనంబు సంప్రాప్తమగును. 42

బిడ్డ కారోగ్యకరమని పెట్టుచుండు
నాముదము నప్పుడప్పుడు ననుఁగు జనని;
సాయినాథుఁడా విధిని నొసంగుచుండు
భక్త శుభకారణములని వ్యసనములను. 43

భృత్యజనులకు ప్రభువు కల్పించు శిక్ష
ణంబు లహరిమితానుగ్రహంబు లగును.
స్వల్పమతిని-నా, కెఱుఁగగా శక్తిలేదు,
తగిన బుద్ధి ధైర్యముల నీయఁగదె, సాయి! 44

నీకు శిక్షణీయుఁడు, రక్షణీయుఁడే, ను
పేక్షణీయుఁ డాదరణీయుఁడేని గలఁడె?
ఎల్లఁ బుట్టించి, పెంచి, హరించుపొంటె
తగ రజ స్సత్త్వ తమసముఁల్ దాల్తు, సాయి! 45

అరుదగు నీదునామ సుధనాని కృతార్థుఁడనైతి నేఁడు, నీ
పరమ కథామృతంబు భవపావక తప్తులపైఁ జిల్కి, యా
ధరమునుజూపి, ముక్తికయి దారులుజూచెడి వారిఁజేరి, నీ
సుకుచిర నామ మంత్రము వసుంధరఁ జాటెద, సాయి
సత్ప్రభూ! 46

## సాక్షాత్కారము

పెక్కుజన్మల సుకృతిఁ గావించియున్న
సజ్జనులకె సద్గురుసేవ సాధ్యమగును,
సేవలను బ్రీతిఁగను గురుదేవుఁ డట్టి
వారిఁ గరుణించి స్వాత్మరూపంబుఁ జూపు. 47

ఆశ్రితు లెవార లేరూపమందుఁ గాంక్ష
సేసి నీయందు దాని వాంఛించుచుందు,
రట్టివారికై యారూపమంది తోఁతు
రూపహీనుఁడవయ్యు సాయీ! పరాత్మ! 48

జనములకు నీదు పదభక్తి సక్తి వేల
కొలఁది జన్మలకావలఁ గలుగుచుండు,
కలియుగమునఁ గేవల భక్తిబలము కతన
సాయికృష్ణుండు మ్రోల సాక్షాత్కరించు. 49

దేవతల, భూసురుల, మంత్ర తీర్థములను,
ఔషధమున, దైవజ్ఞునియందు, గురువు
నందు, నెంతెంత విశ్వాస మమరుచుండు,
నరయ నంతంత ఫలము సంప్రాప్తమగును. 50

అమిత మధురమౌ సాయీకథామృతంబు
తనివిదీరఁగ నేఁగ్రోలు తరుణమందు
పిలుపువిని వేగ డాసెడి భృత్యుపగిది
స్వాంతమందు శ్రీసాయి సాక్షాత్కరించు! 51

ప్రేమ నిర్ఝరి హృదియందు వెల్లివిరియఁ
గనుల నశ్రులు గ్రమ్మ గద్గదిక దోఁప,
ప్రభుపదాబ్జ సంస్మరణంబుఁ బఱపు నాదు
స్వాంతమందు శ్రీసాయి సాక్షాత్కరించు. 52

## సాక్షాత్కార ప్రార్థన

నీదు శరణుఁ జొచ్చి నీను సందర్శన
కాంక్ష నున్న నాదు కనుల యెదుట
నవతరింపు, మందహాస శోభిత ముఖా
బ్జంబు కరుణఁ జిలుక సాయినాథ! 53

నీకుఁ దోఁచినట్లు లేకాలమందెట్టి
రూపుహితవో యట్టి రూపుదాల్చి,
లోకమం దసాధ్యమౌ కార్యములఁబెక్కు
సలుపుచుందు వీవు, సాయిదేవ! 54

అరయఁగ నామరూప విలయంబులులేక, ప్రసాదకాంక్షఁద
చ్చరణ సరోజ సేవలను సల్పు శ్రితప్రకరంబునోమ నా
దగమున నామ రూపములఁదాల్చి స్వలీలఁజాటు మేటియౌ
పరమ దయాంబురాశి భగవానుఁడు; సాయి ప్రసన్నుఁ
డయ్యెడుఁగాః 55

## శ్రీ సాయి రాము నేకాంశమీ సకలజగము

ముజ్జగములనిండు భూతాత్మ వారి కల్మి
వివిధ భూత వితతి వేఱువేఱ
నఖిల కర్మఫలము లనుభవించును గాన
విష్ణు వవ్యయుండె విశ్వభోక్త. 56

ప్రాణివితతి కంతర్యామి యగుచు నెవ్వఁ
డఖిల భూతంబులఁ జొచ్చి యాత్మబలము
కలిమి భరియించు; నెవని యాజ్ఞలకు వశుల;
మీశుఁ,డా సాయివిభుఁడు రక్షించుమమ్ము. 57

పంచభూత మూలంబౌ ప్రపంచమునఁ జ
రాచరములు వేర్వేరుగ గోచరించు;
నటుల, నొకఁడవయ్యును భిన్నమగుచుఁ దోఁతు
వౌనర నీయందు గలుగు జీవులను సాయి! 58

తగ రజస్సత్త్వ తామ సాత్మకగుణముల
బలమున సృజించి ప్రోచి విశ్వమునడంతు;
వట్టి గుణ కర్మములచేతఁ గట్టుపడవు;
జ్ఞానమయునకు బంధమెక్కడిది? సాయి! 59

తనువులాద్యుపాధులు కల్పితంబులగుట
భిన్నగతులాత్మయెడ నిరూపింపరాదు:
కామ మవివేక మనునవి కలవెనీకు?
లేదు బంధంబు - మోక్షంబులేదు, సాయి! 60

యత్రివర్గంబులకున్ సురాదుల కలభ్యంబౌచు, నీ మహాపురా
కృతమహా పుణ్య విశేషమెట్టిదియో! శిర్డిన్ నిల్చి
మమ్మోమ్ము బా
ధ్యతఁగైకొంటి; సతీసుతాది బహుళంబౌ నీదు మాయాప్రక
ల్పిత మోహాంచిత బంధముల్ దునుమ రావే! సాయి
నాథ ప్రభూ! 61

సత్యమిది-పరబ్రహ్మము సాయి యగును,
సాయికంటెను భిన్నమెచ్చటను లేదు;
కాన, నీ గోచరించు జగంబులెల్ల
సాయినాథ స్వరూపముల్ - సత్యమింత. 62

సాయియె యుత్తమ వేదము
సాయీశుఁడె యుత్తమంపు జన్మంబయగున్,
సాయియె యుత్తమ యోగము,
సాయియె యుత్తమమగుక్రియ, జగములయందున్. 63

సాయియె పరమ జ్ఞానము,
సాయీశుఁడె పరమతపము, సకల తపములన్;
సాయియె పరమగు ధర్మము,
సాయియె పరమగతి ప్రాణి సంచయములకున్. 64

లాభమెది పొంది కోరమే లాభములను,
సౌఖ్యమెది పొంది తటియమే సౌఖ్యములను,
జ్ఞానమెది పొంది తలఁపమే జ్ఞానములను,
అదియె సాయీశుఁ డీ రహస్యంబుఁగనుడి! 65

చూచి యెద్దాని నితరంబుఁ జూడఁబోము,
పొంది యెదాని భవములఁ బొందఁబోము,
ఎఱిగి యెద్దాని నన్యంబు నెఱుగఁబోము,
అదియు సాయీశుఁ డీ రహస్యంబుఁగనుఁడి! 66

## శ్రీ సాయీనారాయణ మంత్రము

పారమార్థికముగ భగవానుఁడగు సాయి
పరగును సదస త్ప్రపంచమగుచు;
సదయ నిష్ఠ సత్య మాధారముగ మన
సంకటంబులెల్ల సమయుఁగాత! 67

బ్రహ్మమైన తాను వికల్పరహితుఁడయ్యుఁ
బాహ్యమగుచు నాత్మకాన్య భావులకును.
తనువు నాభరణా ఖ్యాయుధముల శక్తి
మహిమల వెలింగెడిని తన మాయకలిమి. 68

సత్యములుగ వెలుఁగు సకలరూపముల స
ర్వజ్ఞుఁడైన సాయి ప్రభువరుండు
ఎల్లగతుల మనలనెల్లర నేకాల
ములను నెల్లయెడలఁ బ్రోచుఁగాత! 69

స్వీయ తేజమునను బెర తేజులగ్రసించు
శ్రీ విభుండు నారసింహ సాయి
వెలిని లోన దిశల విదిశలఁ గ్రిందఁ బై
నఖిల లోక భయము లడఁచుఁగాత. 70

సాయి గురువరేణ్యు శరణొందు వారల
కశుభ మెందు లేశమైన లేదు;
జనన మరణములును జరయు రోగంబులు,
భయము వారలెపుడుఁ బడయఁబోరు. 71

## హితబోధ—ఆశ్రయము

చేతులెత్తి బగ్గఱ బోధసేయునాఁడ
భవ్యమతులు జనుల్! వినవలయుఁ బ్రేమ;
భవ మహాభయంకర విష వారకంబు
'సాయినాథాయ నమ' యను జప్యమిలను. 72

బహుళ విష దూర్మి యుత భవవార్ధి మునిఁగి
గతిఁగనని జనములు నాదు హితము వినుడి!
భ్రాంతినుడిగి వేమఱు జపింపఁగ మేలు
దనరు "ఓమ్ నమః సాయినాథాయ"-యనుచు. 73

ఇతర శరణంబు లేశమే నెఱుంగ,
నాకు నీవొక్కఁడవె శరణ బంధువు;
కాన, నీదు కటాక్ష వీక్షణముఁ బఱపి
సతము రక్షింపు, రక్షింపు. సాయినాథ! 74

ఆయాసపడని మరణముఁ,
జేయిం జాచంగఁబోని జీవన సరణిన్,
నీయెడ నిశ్చలభక్తిని
సాయీ! నాకొసఁగుమో [illegible] సదయుఁడవగుచున్. 75

ఏవరముఁగోర నేను సాయీ మహేశ!
సతము గలుగుత నీపాద జలజ భక్తి;
ఏను ప్రార్థించు ప్రియవరంబిదియె, నాథ!
మరల మరల నిన్ బ్రార్థింతు వరము నిదియె. 76

సాయినాథునందు సతతంబు భక్తియు,
సాయిభక్తి జన్మ జన్మమందు,
సతము గల్గుఁగాత-సతముగల్గుత; సువి
శ్చలముఁగాగ సతము గలుగుఁగాత! 77

సాయి! నీపదకంజ పంజరమునందు
నీక్షణము చొఱనిమ్ము నా హృదయహంసి;
నంత్యమున కఫ వాత పిత్తాదికముల
కంఠమెడర, నిన్ స్మరియింపగలనో? లేనో? 78

సాయినాథ! నాకీయ్యెడ జననమొసఁగు
కతన నేమేమి యొనరింపఁగలను నీకు?
దేవ! నీ కృపమాత్రి వర్తింతు; నాదు
విధులొనర్పఁగ నిడు జ్ఞాన వీక్షణంబు. 79

ఎంచఁగ నీవకించనులకే లభియించెడివాఁడ కావె?- వాం
ఛించను నీపదాంబుజసేవల కన్యము; నీదురూపు ధ్యా
నించెడి ధీవిశాలి యెవఁడే నపవర్గమొసంగు నిన్ను యా
చించునె యాత్మబంధవరచించు వరంబులే? సాయిసద్గురూ!80

కనినన్ సత్త్వ రజస్తమో గుణనియుక్తంబౌట నాయావరా
ళిని బంధంబిడునంచుఁ ద్రోసి, గతమాలిన్యప్రభావున్, నిరం
జనునిన్, నిర్గుణు, నద్వయున్, బురుషునిన్, సర్వేశ్వరున్, సర్వుఁ, జి
ష్ణునుఁ, జిన్మాత్రుని నినున్, భజించెద మహాత్మా! సాయి నాథ ప్రభూ! 81

ధర, 'సంసారము'నందు సారమెది? కాదా యుత్తరార్ధంబ? యా
సరణిన్ జూచిన 'శేషశాయి' యనినన్ సారంబెదో? 'శాయి' యన్
పరభాగంబగు; 'శాయి'లేక నరతత్త్వంబౌను 'శేషాఖ్య'; నీ
శ్వరశక్తిన్, 'శ,స,' లంద భేదమగుటన్ 'సాయి' ప్రపూ రించెడిన్. 82

## జ్ఞానము

తెలివినిఁ దగ సమకూర్చి
యలసత మోహంబులుడిపి యతివర్యుఁడు ని
ర్మలుఁడున్ జ్ఞానాకృతియై
వెలిగెడి గురు సాయినాథు వినతి భజింతున్. 83

"ఎవఁడవీవు? నేనెవ్వఁడ? నెచటవార
మేల? యని తత్త్వమును విచారించుకొనుమి"
అనుచు బోధించు సాయీమహాత్ముఁ డెప్పుడు
ప్రీతి మనబుద్ధులెల్లఁ బ్రేరేచుఁగాత. 84

గురువు కృపలేకయే మాకుఁ గుదురఁబోవ
దాత్మచే నాత్మదర్శన ప్రాప్తియెందు;
కాన కరుణా కటాక్ష వీక్షణముఁ బఱపి
స్వాత్మరూపంబుఁ జూపింపు సాయినాథ! 85

## బ్రహ్మానంద నిర్వచనము

దేహ చిత్తేంద్రియముల కతీతమగుచు
నాది మధ్యావసానంబులందు నెద్ది
ప్రవిమలాత్మ ప్రసాద సంభవము నగునో
యట్టి స్థితియె 'బ్రహ్మానంద' మనఁగఁబడును. 86

కామమొనరించె, నొనరించెఁ గాను మింత
కామమేచేయు, నేఁజేయ; కర్త కామ
మేను కర్తను గాను; చేయించుఁగామ
మేనుఁజేయింప; కామను! మానసమున
కామమును వేల్తు నిదియె యాకామమందు. 87

క్రోధమొనరించె, నొనరించెఁ గ్రోధమింత;
క్రోధమేచేయు, నేఁజేయఁ గ్రోధమగును
కర్త; నేన్ గాను; క్రోధమే కారణంబు,
ఏను గాను, క్రోధమ! నీకు నిదియె వేల్తు
వందనంబులు వేవేలు వందనములు. 88

ప్రణవంబే బ్రహ్మంబగు,
ప్రణవమె వాయువగును, ప్రణవమె సత్యంబౌ,
ప్రణవమె యీ సర్వంబగు,
ప్రణవంబౌ సద్గురునకుఁ బ్రణతులొనర్తున్. 89

సకల భూతంబులందున సంచరింతు,
వెల్ల భూత హృత్సీమ వసింతువీవు;
ఈవ యజ్ఞ మీవే మంత్ర, మింద్రుఁడీవ,
ఈవ రుద్రుండు, విష్ణుండవీవ, నీవ
బ్రహ్మయగుదువు, మఱి ప్రజాపతివి నీవ,
అంబువులును దేజంబు రసంబు నమృత
మైన బ్రహ్మంబు లోకత్రయంబు, భూర్భు
వస్సు వర్లోకములు ప్రణవంబు! నీవ! 90

## సిద్ధాంతము

శాస్త్ర గురుబోధలను మఱి స్వానుభవము
కలిసి నెద్దాని నరుఁడేడుగడగ నమ్ము
నదియె శ్రేష్ఠంబు; పరమహా నదియ; యదె జ
గంబునన్ వాని కవలంబనంబు, సాయి! 91

## అలిప్తస్థితి

తత్త్వవిదుఁడైన యోగి యెద్దానినైన
దాను జేయనటంచును దలఁచు; వినుచుఁ
గనుఁచు, దాఁకుచుఁ జనుచు, మూర్కొనుచుఁ దినుచు
నూర్పులడరుచు నిద్దుర నొందుచుండి, 92

చక్రంబులుకుచు విసర్జించుచును గొంచుఁ
గన్నులను దెఱచుచుఁ గనులమూయు
చింద్రియములు మాత్ర మింద్రియార్థముల వ
ర్తింతు మననుమ్ము నిశ్చయించుకొనుము. 93

ఆయుధంబులు నన్ దెగవేయ లేవు
పావకుండేని నన్ను గాల్పంగ లేఁడు
జలములీ నన్ను దడుపఁగాఁజాల వెపుడు
వాయువేనియు శోషింపఁ జేయ లేఁడు. 94

తఱుప ఛేదింప శోషింపఁ దగులఁబెట్ట
సాధ్యపడ దెప్పుడీ నేను సర్వగతుఁడ
నాశరహితుఁడ స్థిరుఁడ ననాదినైన
వాఁడ శుద్ధ బుద్ధుండనై పఱగువాఁడ. 95

జననమేనొంద నెటులుండు జన్మమృతులు?
ప్రాణమేనుగా నెటు క్షుత్పిపాసలొదవు?
స్వాంతమూ కాను, శోక మోహంబులున్నె?
కర్తనా, కాను, బంధ మోక్షములుగలవె? 96

అఖిల భూతసంచయ హృదయములనుండు
ఆత్మనేనని 'చందోర్కర'! రయుమయ్యా!
దోమలీగలు మఱి చిన్న చీమలుగను
నాకిడు పదార్థముల భక్షణంబు సేతు. 97

అంతరంగేంద్రియములుఁ గాయంబుఁ గాను
గా నహంకార ప్రాణవర్గములు, బుద్ధి;
తనయ తరుణీధనాది బంధములఁ గనను
స్థిరుఁడ, ప్రత్యగాత్మను సాక్షి శివుఁడ నేను. 98

మనసు బుద్ధి చిత్త మహంకృతిని నగాను,
రసన నాసికా శ్రోత్ర నేత్రములుగాను,
క్షమ జలాగ్ని వాయు గ్గగనములుగాను,
శివుఁడ, సచ్చిదానందాత్మ శివుఁడ నేను. 99

పొసఁగ దాకృతి, నిర్వికల్పుఁడను, విభుఁడ,
నింద్రియములనెల్లెడ నావరించియుందు,
సర్వసముఁడను, బంధమోక్షములు లేవు,
శివుఁడ, సచ్చిదానందుఁడౌ శివుఁడ నేను. 100

ఒకఁడను—లోన వెలినుండు పెక్కురగుచు
లోన జ్ఞానంబు - వెలిని నజ్ఞానసరణి,
త్యాగగతి లోన వెలిని బంధప్రవృత్తి,
గలిగి క్రీడింతు నేను లోకంబులందు. 101

## లయధ్యానము

కమలమందు నంబుకణమైన యగుదును
ఉదయమందు మాయ్యెదెవో మహాత్మ!
కమలమునకుఁ దగు వికాసము సమకూర్చి
జలధియందు నన్నుఁ గలియనిమ్ము. 102

"ఓమ్ ఘృణిసూర్య-ఆదిత్య"! - ఉదయమొందెడి
నా పరిభాకరుఁ డాదిమధ్యావసాన
ములను నెయ్యది జలమొ, యాజలకణంబు
పూర్ణమై వెలిఁగెడి మహాంబుధినిఁ గలిసె. 103

## ప్రతిజ్ఞ — ప్రార్థన

బంధుజనులు నను వీడిన
నిందించిన గురు జనములు నిష్ఠుర ఫణితిన్
డెందమున వెలుఁగు పరమా
నందుఁడు 'శ్రీసాయి', జీవనంబగు నాకున్. 104

సాయిసూక్తి ప్రత్యేకైక శాస్త్రమగును,
సాయినాథుఁడె నిజ దైవమై యెసంగు,
సాయినామ మంత్రమె నాకు జప్యమగును,
సాయిసేవ యొక్కటె కర్మమై యెలర్చు. 105

కినుకన్ బంధులుదూరనీ, గురుజనుల్ గేలీయనీ, తోరియనీ;
జనముల్ కేకిసలాడనీ, కలత వంశంబందు రేకెత్తనీ;
యనిశప్రేమ భరానురాగ ముదితంబౌ నాదు హృద్భృంగమే
క్షణమేన్ మాననె సాయినాథ చరణాబ్జా తామృతా
స్వాదనల్! 106

బాహులెత్తి సత్యంబు నేఁ బలుకువాఁడ
కృష్ణ! సాయి! నృసింహ! యంచెవఁడు తలఁచు
నతఁడు మృతివేళఁ బాషాణ మటులఁబడిన
సాయిప్రభువు వానికి నభీష్టములుగూర్చు. 107

వెనుకను ముందును గెలఁకుల,
ననయముఁగడు జాగరూకుఁడై నిజపద భ
క్తుని నన్నుఁగాచు బలవ
ర్ధనుఁ డఖిలవ్యాపి సాయిప్రభు ననురక్తిన్ 108

గత నేత్రిన కేకాక్షియ
గతి; యేకాక్షికిని ద్వ్యక్షి గతి యన్యోడి, నీ
క్షితి, ద్వ్యక్షులైన మనుజ
ప్రతతికి ముక్కంటిసాయి పరమ గతియగున్. 109

సర్వమెందుండు, నెటనుండి సర్వమొదవె,
నెవఁడు సర్వంబునన్ సర్వమెవనియందు
నుండు, నెవ్వఁడు సర్వమయుండో, యట్టి
ప్రభువు సర్వాత్మ సాయికిఁ బ్రణుతి సేతు. 110

వందనము పరాత్మునకున్
వందనమాత్మప్రదీప భాస్వంతునకున్
వందనము వాఙ్మనంబుల
కందని సాక్షియగు సాయి, కఖిలాత్మునకున్, 111

అంజలి, పరేశుఁడైన బ్రహ్మణ్యునకును,
వందన, మనంతశక్తి సంపన్నునకును,
మ్రొక్కు, లఖిల రూపునకు నరూపునకును,
ఎఱుక, లాశ్చర్యకృతికి, సాయీశ్వరునకు. 112

'శరణ'నువారి కష్టముల సర్వము రూపడఁగింప దక్షుఁడై,
పరమదయాబ్ధియై, బహుళ పాపకుజంబులకున్ గృపాణమై,
చరణగత శ్రితాంబుధికి శారద పూర్ణిమ చంద్రబింబమై
పరగు వరిష్ఠు, శిర్డిపురవాసిని, సాయివిభున్ భజించెదన్. 113

దాచఁగల్గిన నావివేక మహితార్థంబెల్లఁ గైకొంచుఁ బ్రి
జ్ఞాచక్షుస్థితిలేనినన్ బలిమి నజ్ఞానాంధ కూపంబునన్
ద్రోచెన్ స్వేంద్రియ తస్కరోత్కర, మిఁకే త్రోవన్ గనన్ లేనినన్
నీ చేయూఁతనొసంగి ప్రోవఁగదె! తండ్రీ! సాయినాథ ప్రభూ! 114

జనభీమంబు నగాధమూలమగు నీ సంసార కూపంబునన్
గనమిన్ గూలితి, దుఃఖ సర్పశతముల్ గాటించుచున్ గ్రమ్మఁ, ద్రో
వనెఱుంగన్, గృపణుండ, దీనుఁడను, నీ పాదాబ్జముల్ ప్రాపుఁ గం
టిని చేయూఁతనొసంగి ప్రోవఁగదె! తండ్రీ! సాయినాథ ప్రభూ! 115

నాసముఁడగుఁ బాతకియును
నీసముఁడగుఁ బావనుండు నిజముగ లే, డీ
వీ సంగతిఁ గని విహితం
బౌ సరణిని దగ విధింపుమా! సాయివిభూ! 116

పుడమిపైఁ గాలుజాఱుడుఁ బడినయట్టి
వానికాధారమైన దీవసుధ యగును;
నీయెడల నపరాధముఁ జేయు నాకు
కలదె మఱి పట్టుఁగొమ్మ నీకంటె? సాయి! 117

నిండు కరుణ నాపయిని నీకుండెనేని
స్వామి! సాయి! విచిత్రమిందేమికలదు?
పెక్కు లపరాధములను గావించియున్న
తనయుని నుపేక్షసేయునే యనుఁగు జనని? 118

ఏనిపదాంబుజాతముల హృత్కమలంబుల నిల్పి సంతత
ధ్యానసమాధులన్ గలుషముంతయుఁ బాసిన బుద్ధి, నాత్మత
త్త్వానుభవంబు, తోఁచినటులాడుదురో కవు, లట్టి, యాది గీ
ర్వాణుఁడు, సాయినాథభగవానుఁడు, నాకుఁ బ్రసన్నుఁ
డయ్యెడున్ 119

"సాయినాథ! సాయీశ! శ్రీసాయి!" యనుచు
నెల్లరకు నెల్లయెడల వచింపనగును;
సాయివిభుమయం బీ జగజ్జాతమెల్ల;
సాయి గురువరు నుపదేశ సారమిదియ. 120

సాయినాథుని నెవఁడు గాంచంగలేఁడు,
సాయి ప్రభువర్యుఁ డెవనిఁ గాంచంగఁబోఁడు,
వాఁడు లోకంబులన్ నిందపడయుచుండు;
ఏవగించు నాతని యాత్మయేని నరుని. 121

శంకరాచార్యునందు నీశ్వరుని యందు
సాయినాథునందును శేషశాయి యందు,
వస్తుభేదంపు బుద్ధి లవంబు లేదు,
కాని, సాయీప్రభువునంద కలదు భక్తి. 122

సకల కల్యాణనిధి శేషశాయి, సాయి,
యెవరి హృదయాంబుజముల వసించియుండు
వారి కెల్లవేళల నెల్లపనుల యందుఁ
గలుగు విజయముల్, కళ్యాణ గౌరవములు. 123

# ఫలశ్రుతి

శ్రీయును బలము నరోగము
ధీయుక్తియు వాక్పటుత్వధృతులు నజాడ్యం
బాయువు యశోవిశాలత
సాయీనాథుని స్మరింప సంప్రాప్తమగున్. 124

హృదయ పద్మస్థుఁడై సతంబెసఁగువాని,
సతత మభయ మాశ్రితుల కొసంగువాని,
నవ్యయుననంతు సాయీశు నాశ్రయించు
వారు పరమవైష్ణవసిద్ధిఁ బడయుచుంద్రు. 125

అనిశము సద్భక్తినిఁ బా
వన మాయుష్కరముఁ బుణ్యవర్ధన మఘనా
శనమగు శ్రీ సాయీప్రభు
మననముఁ జదివినను వినిన—మహితార్థమిడున్. 126

కష్ట పాపసంచయము లోకకంటకం దొలంగు
సుస్థిర ప్రజ్ఞ, జీవన సుఖములొదవు
సత్యముగ సాయినాథ ప్రసాదగరిమ
సత్వరమకల్గు సర్వార్థ సాధకంబు. 127

జగముల సృజించి పెంచి పెల్చనగ్రసించు
నజ హరిహర రూపకుని విశ్వాధిపతిని,
సాయినాథుని యెడ, భక్తినలుప నేర్చు
వారి కపజయంబు, పరాభవంబు లేదు. 128

కరచరణానుషంగములఁ గాయక వాచక కర్మ జంబులున్,
బొటి, శ్రవణేక్షణా హృదయ మూలములౌ నపరాధ
సంచయం,
బెటిఁగియొ నేనెఱుంగకయొ, యేమొనరించితినో, క్షమింపు,
మీ
శ్వర! కరుణాకరా! జయము! సర్వవిధాయక! సాయి
నాయకా! 129

నీవ తల్లివగుదు నీవ తండ్రియునౌదు
నీవె బాంధవుఁడవు నీవ సఖుఁడ,
నీవ, విద్యయగుదు నీవె ధనము నాకు
సకలమగుదు నీవ సాయిదేవ! 130

తనువుచే, వాక్కుచేతను, మనసు నింద్రి
యములచేఁ బుద్ధిచే, మఱి యాత్మచేత,
స్వ స్వభావానుసారినై సలుపునట్టి
సకల మర్పించెదను, నీకు, సాయినాథ! 131

సకల మంగళాకరుఁడౌట సాయినాథు
నెవరు హృది నిల్పి సతము ధ్యానించి కొలుచు
చుందురో, వారలకొదవు నిత్యోత్సవంబు,
నిత్యమంగళంబును, మఱి నిత్యలక్ష్మి. 132

ఏరి హృది మందహాసో
దార ముఖాబ్జుండు సాయి తగ నిలుచునో, య
వ్వారికి జయ లాభములగు;
వారలెఱుంగరు పరాభవాపజయంబుల్. 133

పాపంబులు శమియును, సం
తాపంబులు డుల్లుఁ, బాయు దారిద్ర్యంబుల్,
ప్రాపించు సౌఖ్యసంపద,
నీపాద శ్రవణ మనన నిష్ఠన్, సాయీ! 134

వరగురు సాయినాథ పద వారిజముం దెద లీనమొందఁ, ద
త్పర వచనాంబులన్ గలుష పంకమడంగఁగ నాలకించి, యే
తరుణమునందుఁ దద్గుణ వితానము వాక్కులఁ బ్రస్తుతించి, మే
లెఱుకను గన్నుదోయి ముకుళించి సుఖించును భక్తుఁ
డెప్పుడున్. 135

ఏవిభుఁ శివుఁడంచు శైవులు ధ్యానింతు్రి,
విష్ణువటంచును వైష్ణవులును,
వినతి 'బ్రిహ్మ' యటంచు వేదాంతులెల్లరు,
బుద్ధుఁడటంచును బౌద్ధచయము,
ఆరయ 'కర్త' యటంచు నైయాయికుల్,
మహి "కర్మ"యనుచు మీా మాంసకులును,
'అల్లా' యటంచు మహమ్మదీయులు, నిజ
సద్గంబు "అర్హత్త"ని జైనచయము,

ఆవిభుని సర్వరూపంబు లైనవాని,
నాగమాతీత పథమునం దలరువాని,
సాధు దీన సంరక్షణ సలుపువాని,
సర్వ సులభు సాయీప్రభు సన్నుతింతు. 136

కవితా చాతుర్యంబును,
పరివిమలభక్తియును, నుభ సుభాషాపరిజ్ఞల్
దవులవు; నీసత్పద భ
క్త్యవకాశముఁగంటి నీదయాన్ సాయిప్రభూ! 137

సాయినాథ పాదాంబుజాశ్రయము కతన
సఫలమై పెనుపొందె నాజన్మ నేఁడు,
సకల తపము లిత్తఱి నాకు సఫలమొందె,
సకల కర్మలిద్యోడ నాకు సఫలమొందె. 138

నేను కృతకృత్యుఁడను ధన్యుఁడేన యగుదు,
హిత సముద్ధృతిఁ గనిరి నాపితరులెల్ల,
సాయినాథుఁడు నిజభక్త సహితుఁడగుచుఁ
జేరి నా హృత్పీఠమున వసించు కతన. 139

దొర! నీవ ఆత్మవిభునియే మనంబు
పరి జనుల్ ప్రాణముల్ వపువే గృహంబు;
కల విషయోప భోగములె నీపూజ,
తెలియనిద్రయె సమాధిస్థితి రాజ!
పలుత్రిప్పటలు శుభాస్పద ప్రదక్షిణలు,
పలికెడి పలుకులే భవ్య సంస్తుతులు;
నెగడు నేనొనరించు నిఖిల కర్మంబు
లగు సాయి! నీదు సమారాధనంబు. 140

శ్రీ సాయీప్రభు మననం
బాసక్తియు భక్తి యొప్పు లలరఁగ నెపుడే
నాసాంతంబుఁ జదువు విను
నాసజ్జనములకు నతి సహస్రములిడుదున్. 141

ఎల్లరకును సౌఖ్యములు వర్ధిల్లుఁగాత!
ఎల్లరారోగ్యముఁగను జరింత్రు గాత!
కరము శుభముల నెల్లరుఁ గాంత్రుగాత!
ఒక్కరేన్ వ్యసనము లొందకుండ్రుగాత! 142

జలనిధి జలములఁగొని యా
జలనిధికిఁ దర్పణంబొసఁగు నటుల, నీ
పలికించిన పలుకులఁ గృతిఁ
బలికి సమర్పింతు, సాయిబాబా! కొనవే! 143

అఖిల భారత సాయి సంఘాధినేత
యైన నరసింహు నమృతోక్తి ననుసరించి
తెనుఁగునఁ సాయిమనన తృతీయసర్గ
మర్పనము సేతు నిదె కొనుమయ్య! సాయి 144

స్వస్తి వ్యయ వత్సరంబునఁ జైత్రశుద్ధ
దశమి గురువారమున భవతారకముగ
"సాయిమననంబు" పలికి యాసక్తి నీకొ
సంగు నన్ను, నీకృతిఁ, గొమ్ము! సాయినాథ! 145

శ్రీ సాయీమననము — తృతీయ సర్గము

సర్వము - సమాప్తము.

శ్రీ సాయీనాథార్పణమస్తు.

ఓం - తత్ - సత్.